
# హైదరాబాద్‌కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

- హకీంపేట ఎయిర్‌ఫోర్స్ కేంద్రానికి చేరుకున్న రాష్ట్రపతి- డిసెంబర్ 22 వరకు నగరంలో పర్యటన షెడ్యూల్- ట్రాఫిక్ ఆంక్షలు అమలు





2లో..

జాతీయ దిన పత్రిక

RNI . TELTEL / 2022 / 83463

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్, శుక్రవారం 19 డిసెంబర్ 2025సంపుటి 100 సంచిక :24 పేజీలు 8వెల/5 రూ

Published From: Hyderabad, Circulated::Hyderabad,Nalgonda,khammam,Rangareddy, Sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,krishna

## శాటిలైట్ సిగ్నల్స్ హ్యాక్!



క్యూబ్ నెట్‌వర్క్‌ను
క్రాక్ చేసి హెచ్‌డీ ప్రింట్లు చోరీ

టెలిగ్రామ్‌లో హెచ్‌డీ హబ్
ఒక్కో లింకుకు
300 డాలర్ల వసూలు

హిట్ -3, కిష్కిందపురి
చిత్రాలు ఇలాగే లీక్
విచారణలో వెల్లడించిన ఐబొమ్మ రవి

2లో..

## టీవీకే స్వచ్ఛమైన శక్తి



టీవీకే అధినేత
విజయ్ తీవ్ర వ్యాఖ్యలు

కరూర్ విషాదకర
ఘటన తర్వాత విజయ్
ఈరోడ్ జిల్లాలో తొలి సభ

2లో..

## జనవరి 1 నుంచి భారత్ ట్యాక్సీ

పైలెట్ ప్రాజెక్టుగా ఢిల్లీలో సేవలు
ఇప్పటికే యాప్‌లో 56వేల

మంది డ్రైవర్ల రిజిస్ట్రేషన్
ఎలాంటి సర్వీస్ ఛార్జీలు
లేకుండానే సేవలు

2లో..

### మా పాలనపై
# ఇది ప్రజల తీర్పు



- 2029లో ఇవే ఫలితాలు పునరావృతం
- పంచాయతీల్లో కాంగ్రెస్‌కు 66 శాతం సీట్లు వచ్చాయి
- 87 నియోజకవర్గాల్లో కాంగ్రెస్‌కే అధిక్యత
- బీఆర్ఎస్ ఆరు, బీజేపీ ఒక నియోజక వర్గానికే పరిమితం
- బీజేపీ, బీఆర్ఎస్ కలిసి పోటీచేసినా 33 శాతం సీట్లే
- కేసీఆర్ క్రియాశీలక రాజకీయాల్లో ఉన్నప్పుడే ఓడించాను
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి

2లో..

### ఇండియా.. ఇథియోపియా బంధం
# బలోపేతం



రెండు దేశాలు.. అభివృద్ధి చెందుతున్న దేశాలు
భారత ప్రధాని నరేంద్ర మోదీ
'వందేమాతరం' గీతాలపనతో మోదీకి సాదర స్వాగతం
ఆయనకు ఆ దేశ అత్యున్నత పురస్కార ప్రదానం

అడ్డిస్ అబాబా, డిసెంబర్, 17 తరంగాలు:

ఇండియా.. ఇథియోపియా మధ్య బంధం మరింత బలోపేతం అవుతున్నదని, అభివృద్ధి చెందుతున్న దేశాలుగా భారతదేశం, ఇథియోపియా ఎదుగుతున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. బుధవారం ఆయన ఇథియోపియా పార్లమెంట్‌లో ప్రసంగిస్తూ.. అభివృద్ధి చెందుతున్న దేశాలుగా, రెండు దేశాలు ఒకరికొకరు నేర్చుకోవాల్సి ఉందన్నారు. శాంతి, భద్రతలు, సామరస్య స్థాపనలో రెండు దేశాలు సహజ భాగస్వాములని కొనియాడారు. సింహాలకు నిలయమైన ఇథియోపియాలో అడుగుపెట్టడం తనకు ఆనందాన్నిచ్చిందన్నారుతనకు సొంత గడ్డపై ఉన్నట్లు అనిపిస్తోందని

వివరాలు 2లో..

## సిర్పూర్‌లో మావోయిస్టుల అరెస్టులపై తీవ్ర విమర్శలు

- 16 మంది అరెస్టులను ఖండించిన మావోయిస్టు పార్టీ తెలంగాణ కమిటీ
- ప్రజాస్వామ్య వాతావరణానికి ఎదురుదెబ్బగా చర్యలు
- కాంగ్రెస్ ప్రభుత్వం బీజేపీ విధానాలకు మద్దతివ్వొద్దన్న పిలుపు



3లో..

### ఫిరాయింపు ఎమ్మెల్యేలపై
# అనర్హత పిటిషన్లు కొట్టివేత

- ఐదుగురు ఎమ్మెల్యేలపై ఆరోపణలకు ఆధారాలు లేవన్న స్పీకర్
- సుప్రీంకోర్టు ఆదేశాల నడుమ వెలువడిన కీలక నిర్ణయం
- మిగిలిన పిటిషన్లపై విచారణకు సమయం కోరే అవకాశం



హైదరాబాద్, డిసెంబర్, 17 తరంగాలు:

బీఆర్ఎస్ గుర్తుపై గెలిచి అనంతరం కాంగ్రెస్‌లోకి ఫిరాయించారన్న ఆరోపణలతో దాఖలైన అనర్హత పిటిషన్లపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కీలక తీర్పు వెలువరించారు. ఐదుగురు ఎమ్మెల్యేలపై దాఖలైన అనర్హత పిటిషన్లను ఆయన కొట్టివేశారు. ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, గూడెం

వివరాలు2లో..

## నేర నియంత్రణలో సరిహద్దులు అడ్డుకాకూడదు

- మూడు కమిషనరేట్ల సమన్వయంతో 'జీరో డిలే' అమలు
- నేరస్తులపై ఉమ్మడి నిఘా, ట్రాఫిక్‌పై కఠిన చర్యలు
- లక్ష్యం ఒక్కటే %-% సేఫ్ హైదరాబాద్



3లో..

# నేరాలు పెరుగుతున్నాయి

ఎందుకో విశ్లేషించండి- శాంతిభద్రతల సమీక్షలో సిఎం చంద్రబాబు
భూ వివాదాల్లో రాజకీయ ప్రమేయం: ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



అమరావతి డిసెంబర్, 17 తరంగాలు:

రాష్ట్రంలో నేరాల సంఖ్య పెరుగుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. కలెక్టర్ల సదస్సులో భాగంగా చివరి రోజైన గురువారం శాంతిభద్రతల అంశంపై సచివాలయంలో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొన్ని జిల్లాల్లో నేరాల రేటు ఎక్కువగా ఉందని, మరికొన్ని చోట్ల తక్కువగా ఉందన్నారు. అన్నమయ్య, కోనసీమ, నెల్లూరు, గుంటూరు, తిరుపతి జిల్లాల్లో నేరాలు ఎక్కువగా ఉన్నాయని చెప్పారు. ఈ నేరాలు ఎందుకు పెరిగాయో విశ్లేషించాలని ఆదేశించారు. కడప, అల్లూరి సీతారామరాజు, ఏలూరు జిల్లాల్లో ఆస్తుల సంబంధిత కేసులు ఎక్కువగా ఉన్నాయని, దీనికి కారణం ఏమిటో విశ్లేషించాలని ఆదేశించారు. రాష్ట్రంలో 5.5శాతం మేర నేరాల రేటు తగ్గినా, జిల్లాల మధ్య వ్యత్యాసం చాలా ఎక్కువగా ఉందన్నారు.విశాఖపట్నం, ఉత్తరాంధ్ర జిల్లాల్లోని పారిశ్రామిక ప్రాంతాల్లో కొన్ని భూ వివాదాల్లో రాజకీయ నాయకుల ప్రమేయంపై ఫిర్యాదులు

వివరాలు2లో..

# వీబీ జీ రామ్ జీకి లోక్‌సభ ఆమోదం!

స్పీకర్ పోడియం వద్దకు వెళ్లి విపక్షాల నిరసన
వివాదాలు, నినాదాల నడుమ ఓటింగ్
సభలోనే బిల్లు ప్రతుల చించివేత
మూజు వాణి ఓటుతో బిల్లుకు ఆమోదం
ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై కాంగ్రెస్ అభ్యంతరం
గందరగోళం నేపథ్యంలో సభ నేటికి వాయిద




న్యూఢిల్లీ, డిసెంబర్, 17 తరంగాలు:

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో 'వీబీ జీ రామ్ జీ' ('వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ ఆజీవికా మిషన్ -(గ్రామీణ్) పేరుతో తీసుకువచ్చిన బిల్లుకు లోక్‌సభ గురువారం ఆమోదం తెలిపింది. ప్రతిపక్ష ఎంపీల ఆందోళనలు, నిరసనల మధ్య ఈ బిల్లును ఆమోదించారు. అయితే, బిల్లును స్టాండింగ్ కమిటీకి పంపించాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష సభ్యులు నిరసన వ్యక్తం చేశారువారి ఆందోళన నడు మ స్పీకర్ మూజువాణి ఓటింగ్ నిర్వహించ గా.. బిల్లుకు ఆమోదం లభించింది. ఈ సమయంలో విపక్షాలు పోడియం వద్దకు వచ్చి నిరసన చేపట్టాయి. కొందరు ప్రతిపక్ష నేత లు 'వీబీ జీ 'రామ్ జీ' బిల్లు ప్రతులను చించి విసిరేశారు. ఈ సందర్భంగా స్పీకర్ ఓం ప్రకాశ్ బిర్లా మాట్లాడుతూ.. 'కాగితాలను చించివేయడానికి ప్రజలు మిమ్మల్ని ఇక్కడికి పంపలేదు. దేశం మిమ్మల్ని చూస్తోంది.' అని విపక్ష సభ్యులను హెచ్చరించారు. ఈ గందరగోళం నేపథ్యంలో స్పీకర్ లోక్ సభను శుక్రవారానికి వాయిదా వేశారు.లోక్‌సభలో రభసకాంగ్రెస్ పార్టీ ఎంపీ ప్రియాంక గాంధీ, డీఎంకే నాయకులు టీఆర్ బాలు, సమాజ్‌వా దీ పార్టీ నాయకులు ధర్మేంద్ర యాదవ్ సహా పలువురు విపక్ష పార్టీల సభ్యులు.. 'వీబీ జీ రామ్ జీ'

వివరాలు2లో..

### శీతాకాలం విడిది కోసం

## హైదరాబాద్‌కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

హైదరాబాద్, డిసెంబర్ 17 (తరంగాలు ప్రతినిధి):

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శీతాకాలం విడిది కోసం హైదరాబాద్‌కు చేరుకున్నారు. ప్రత్యేక విమానంలో ఆమె హైదరాబాద్‌లోని హకీంపేట ఎయిర్‌ఫోర్స్ శిక్షణ కేంద్రానికి రాగా, తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్క రాష్ట్రపతికి ఘన స్వాగతం పలికారుడిసెంబర్ 22 వరకు రాష్ట్రపతి హైదరాబాద్‌లోనే ఉండనున్నారు. ఈ పర్యటనలో భాగంగా వివిధ అధికారిక, సామాజిక కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. రేపు రాష్ట్రపతి నిలయంలోనే విశ్రాంతి తీసుకోనుండగా, డిసెంబర్ 19న రామోజీ ఫిల్మ్ సిటీలో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాలకు హాజరవుతారుడిసెంబర్ 20న గచ్చిబౌలిలోని బ్రహ్మకుమారీస్ శాంతి సరోవర్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాల్లో రాష్ట్రపతి పాల్గొననున్నారు. అలాగే 21న రాష్ట్రపతి నిలయంలో పౌరుల భేటీ, ఎట్ హోమ్ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాలకు పలువురు ప్రముఖులు హాజరయ్యే అవకాశం ఉంది.రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ నిబంధనలు అమలు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించాలని సూచించారు. డిసెంబర్ 22న సాయంత్రం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రత్యేక విమానంలో ఢిల్లీకి తిరిగి ప్రయాణం చేయనున్నారు.

## జనవరి 1 నుంచి భారత్ ట్యాక్సీ

న్యూ ఢిల్లీ, డిసెంబర్ 18 : ప్రయాణికుల సౌలభ్యం కోసం.. కేంద్ర ప్రభుత్వం కొత్తగా భారత్ ట్యాక్సీ యాప్‌ను తీసుకొచ్చింది. ఇప్పటికే ఈ రంగంలో ఉబర్, ఓలా, ర్యాపిడోల మాదిరిగానే ఈ కొత్త ట్యాక్సీ కూడా ప్రయాణికులకు సేవలు అందించనుంది. ఈ యాప్‌లో సేవలందించేందుకు ఇప్పటికే సుమారు 56 వేల మంది డ్రైవర్లు రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు కేంద్రం వెల్లడించింది. ఇందులో ఆటో రిక్షాలు, కార్లు, బైక్ ట్యాక్సీలు ప్రయాణికులకు సేవలందిస్తాయి.దీంతో ఇదివరకు ఉన్న క్యాబ్ ఛార్జీల నుంచి ప్రయాణికులకు ఉపశమనం కలిగించేలా.. ఎలాంటి సర్వీస్ ఛార్జీలు లేకుండానే ఈ సేవలను పొందే అవకాశముంది. తొలుత పైలట్ ప్రాజెక్ట్ కింద ఢిల్లీలో జనవరి 1 నుంచి ఈ యాప్ సేవలను అందించేందుకు కేంద్రం ప్రణాళికలు రూపొంది స్తోంది . ఆ తర్వాత దేశంలోని మిగిలిన ప్రాంతాలకూ విస్తరిస్తామని తెలిపింది.

## ఇండియా.. ఇథియోపియా బంధం బలోపేతం

మొదటి పేజి తరువాయి

అభిప్రాయపడ్డారు. తన స్వస్థలమైన గుజరాత్ కూడా ఏషియన్ సింహాలకు నిలయమని, అది తనకు గర్వకారణమని తెలిపారు. ఇరు దేశాల జాతీయ గీతాలు ప్రజల్లో మాతృభూమి పట్ల గర్వాన్ని, దేశభక్తిని ప్రేరేపిస్తాయన్నారు. రెండు దేశాల మధ్య రెండు వేల ఏళ్ల నాటి చారిత్రక, వాణిజ్య సంబంధాలను గుర్తుచేశారు. ఆధునిక కాలంలో ఇథియోపియా విముక్తి కోసం భారత సైనికులు కూడా పోరాడారని గుర్తుచేశారు. ముఖ్యంగా వేలాది మంది భారతీయ ఉపాధ్యాయులు ఇక్కడికి వచ్చి పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దారని వ్యాఖ్యానించారు.వారు ఇథియోపియా ప్రజల హృదయాలను గెలుచుకున్నారని పేర్కొన్నారు. కరోనా సంక్షోభ సమయంలో భారత్ 150కి పైగా దేశాలకు మందులు, వ్యాక్సిన్లు పంపిందని, అందులో భాగంగా ఇథియోపియాకు 4 మిలియన్లకు పైగా డోసులు అందించడం గర్వకారణమని అన్నారు. అనంతరం మోదీ చారిత్రక అద్వా యుద్ధ విజయ స్మారక చిహ్నం వద్ద నివాళులర్పించారు.

మోదీకి ఆ దేశ అత్యున్నత పురస్కారం

ప్రధాన మోదీకి మరో అరుదైన అంతర్జాతీయ గౌరవం లభించింది. ఆ దేశ అత్యున్నత పౌర పురస్కారమైన 'ది గ్రేట్ హానర్ నిషాన్ ఆఫ్ ఇథియోపియా' మోదీని వరించింది. ఈమేరకు ఆ దేశ ప్రధాని అబే అహ్మద్ అలీ చేతుల మీదుగా మోదీ పురస్కారాన్ని అందుకున్నారు. భారత్ ఇథియోపియా భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ఆయన కృషికి, ప్రపంచ నేతగా ఆయన దార్శనిక నాయకత్వానికి గుర్తింపుగా పురస్కారాన్ని అందించినట్లు భారత విదేశాంగ శాఖ తెలిపింది. ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని అందుకు న్న తొలి ప్రపంచ దేశాధినేత లేదా ప్రభుత్వాధినేత ప్రధాని మోదీ కావడం విశేషం.

'వందేమాతరం' ఆలపించిన ఇథియోపియన్లు

15 ఏళ్ల తర్వాత ఆ దేశంలో పర్యటిస్తున్న భారత ప్రధాని నరేంద్ర మోదీకి గౌరవ సూచకంగా ఇథియోపియాకు చెందిన కళాకారులు, గాయకులు భారత జాతీయ గీతం 'వందేమాతరం' ఆలపించారు. ఈ అద్భుత ప్రదర్శనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వందేమాతర గీతాలపన తర్వాత ప్రధాని మోదీకి ఆ దేశ ప్రధాని అబీ అహ్మద్ ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు.

## పీయూసీ లేకుంటే ఇంధనం లేదు

%న్యూఢిల్లీ: జాతీయ రాజధానిలో విషపూరిత వాయు కాలుష్యంపై పెరుగుతున్న ఆందోళనల మధ్య, ఢిల్లీ ప్రభుత్వం రాజధానిలో కాలుష్యాన్ని నియంత్రించడానికి కొత్త చర్యలను ప్రకటించింది. వాటిలో ముఖ్యమైనది గురువారం నుండి పీయూసీ లేకుండా ఇంధనం లేదనే నిబంధనను అమలు చేయడం. ఇప్పుడు, ఢిల్లీ వెలుపల అయితే నిర్మాణ కార్యకలాపాలు, నిర్మాణ సామగ్రిని తీసుకెళ్లే ట్రక్కులపై ఆంక్షలు గ్రాప్ నిబంధనల ప్రకారం కొనసాగుతాయిఈ సంక్షోభానికి తోడు, గురువారం ఉదయం ఢిల్లీ-ఎన్‌సిఆర్‌ను దట్టమైన పొగమంచు ఆవరించి, పాలం వద్ద 150 మీటర్లకు, సఫ్దర్‌జంగ్ విమానాశ్రయాలలో 200 మీటర్లకు దృశ్యమానతను తగ్గించడంతో రోడ్డు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. శీతాకాలం తీవ్రతరం వాతావరణ అధికారులు ఆరెంజ్ హెచ్చరికను జారీ చేశారు. విషపూరిత వాయువుపై పెరుగుతున్న ఆందోళనల నేపథ్యంలో ఢిల్లీ, దాని పరిసర ప్రాంతాలలో పెరుగుతున్న వాయు కాలుష్య సంక్షోభంపై లోక్‌సభ ఇవాళ సమగ్ర చర్చను నిర్వహించనుంది. కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్ సభలో దీనిపై స్పందించే అవకాశం ఉంది.

# శాటిలైట్ సిగ్నల్స్ హ్యాక్!

% హైదరాబాద్ సిటీ బ్యూరో, డిసెంబర్ 18 (విజయక్రాంతి): ఇన్నాళ్లూ సినిమా పైరసీ అం టే.. ఎవరో థియేటర్‌లో కూర్చుని ఫోన్లోనో, రహస్య కెమెరాతోనో రికార్డ్ చేసి ఇంటర్నెట్‌లో పెడతారని అంతా భావించారు. కానీ, ఐబొ మ్మ వెబ్ సైట్ సూత్రధారి ఇమ్మడి రవి ఎంచుకున్న మార్గం చూసి టాలీవుడ్ వర్గాలే కాదు, సైబర్ క్రైమ్ పోలీసులు సైతం నివ్వెరపోతున్నారు. ఏకంగా సినిమా ప్రదర్శన వ్యవస్థలైన క్యూబ్ సర్వర్లనే హ్యాక్ చేయడం, శాటిలైట్ లింక్‌లను హైజాక్ చేసి సినిమాను దొంగిలించడం వంటి సంచలన విషయాలు గురువా రం పోలీసు విచారణలో వెలుగులోకి వచ్చా యిగత ఐదు రోజుల విచారణలో నాకేమీ గుర్తులేదు.. పాస్ వర్డ్స్ మర్చిపోయాను అం టూ పోలీసులను ముప్పుతిప్పలు పెట్టిన రవి.. గురువారం నుంచి ప్రారంభమైన తాజా కస్టడీలో నోరు విప్పక తప్పలేదు. మూడు వేర్వేరు కేసుల్లో నాంపల్లి కోర్టు రవికి మొత్తం 12 రోజుల ఒక్కో కేసుకు 4 రోజులు పోలీస్ కస్టడీ విధించింది.ఈ నేపథ్యంలో గురువారం ఉదయం చంచల్‌గూడ జైలు నుంచి అతడిని అదుపులోకి తీసుకున్న సైబర్ క్రైమ్ పోలీసులు.. సాంకేతిక ఆధారాలను ముందుంచి ప్రశ్నించడంతో అసలు నిజాలు కక్కినట్లు సమాచారం. రవి కేవలం ఒక వెబ్ సైట్ నిర్వాహకుడు మాత్రమే కాదని, అతనొక నిష్ణాతుడైన హ్యాకర్ అని పోలీసులు గుర్తించారు. సినిమా డిస్ట్రిబ్యూటర్ల నుంచి థియేటర్లకు డిజిటల్ కంటెం ట్ సరఫరా చేసే క్యూబ్ నెట్‌వర్క్‌ను తాను బ్రేక్ చేసినట్లు రవి అంగీకరించాడుసాధారణంగా సినిమాలను శాటిలైట్ లింక్‌ల ద్వారా ఎన్‌క్రిప్ట్ చేసి థియేటర్లకు పంపిస్తారు. రవి ఈ శాటిలైట్ లింక్ ఫ్రీక్వెన్సీని హ్యాక్ చేసి, డీకోడింగ్ సాఫ్ట్‌వేర్ల సాయంతో కంటెంట్‌ను ఇంటర్సెప్ట్ చేసేవాడు. దీనివల్ల థియేటర్ స్క్రీన్ మీద కెమెరాతో తీసినట్లు కాకుండా.. స్టూడియో నుంచి వచ్చిన క్వాలిటీతో ఒరిజినల్ హెచ్‌డీ ప్రింట్ అతడి చేతికి వచ్చేది. పైరసీ చేసిన కంటెంట్‌ను విక్రయించేందుకు రవి టెలిగ్రామ్‌ను అడ్డాగా మార్చుకున్నాడుహెచ్‌డీ హబ్ పేరుతో ఒక రహస్య ప్రైవేట్ ఛానల్‌ను ఏర్పాటు చేశాడు. ఇందులో కేవలం విశ్వసనీయమైన బయ్యర్లు మాత్రమే ఉంటారు. తాను హ్యాక్ చేసిన సినిమా హెచ్‌డీ లింక్‌ను ఇందులో పోస్ట్ చేయడానికి ముందే రేటు ఫిక్స్ చేసేవాడు. ఒక్కో సినిమా లింక్ కోసం 100 డాలర్ల నుంచి 300 డాలర్ల వరకు, సుమారు రూ.8 వేల నుంచి రూ.25 వేల వరకు వసూలు చేసేవాడు. ఈ లావాదేవీలన్నీ పోలీసులకు దొరక్కుండా ఉండేందుకు క్రిప్టో కరెన్సీ లేదా విదేశీ పేమెంట్ గేట్‌వేల ద్వారా జరిపినట్లు అనుమానిస్తున్నారు.

విడుదలైన రోజే ఇంటర్నెట్‌లో..

ఇటీవల విడుదలై సంచలన విజయా లు సాధించిన హిట్3, కిష్కిందపురి సినిమాల హెచ్‌డీ ప్రింట్లు విడుదలైన రోజే ఇంటర్నెట్‌లో ప్రత్యక్షం కావడం వెనుక తన హస్తమే ఉందని రవి అంగీకరించినట్లు తెలిసింది. ఈ సినిమాలను తాను శాటిలైట్ లిం క్ హ్యాకింగ్ ద్వారానే దొంగిలించి, మార్కెట్‌లో విక్రయించినట్లు ఒప్పుకున్నాడు. ఈ పైరసీ కారణంగా నిర్మాతలు కోట్లాది రూపాయలు నష్టపోయారుప్రస్తుతం రవి పోలీసుల కస్టడీలోనే ఉన్నాడు. రాబోయే 11 రోజుల విచారణలో ఇంకెన్ని విస్మయక ర విషయాలు బయటపడతాయోనని ఆసక్తిగా మారింది. రవికి సహకరించిన టెక్నికల్ టీమ్ ఎవరైనా ఉన్నారా? క్యూబ్ సంస్థలో ఎవరైనా ఇన్‌సైడర్లు సహకరించారా? అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు.

# డీఎంకే దుష్టశక్తి.. టీవీకే స్వచ్ఛమైన శక్తి

చెన్నై, డిసెంబర్ 18: 'డీఎంకే ఒక దుష్ట శక్తి.. తమిళగ వెట్రి కళగం (టీవీకే) స్వచ్ఛమైన శక్తి' అని సినీ నటుడు, టీవీకే అధినేత విజయ్ వ్యాఖ్యానించారు. ఈరోడ్ జిల్లాలో గురువారం నిర్వహించిన భారీ బహిరంగ సభలో ఆయన అధికార డీఎంకే ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. నీటిపారుదల, శాంతిభద్రతలు, ఉద్యోగాలు, రైతు సంక్షేమం, నీట్ పరీక్ష మినహాయింపు వంటి అంశాలపై స్టాలిన్ సర్కారును లక్ష్యంగా చేసుకుని విమర్శలు గుప్పించారు.గత సెప్టెంబర్ 27న కరూర్ సభలో జరిగిన తొక్కిసలాటలో 41 మంది మరణించిన తర్వాత తమిళనాడులో విజయ్ నిర్వహించిన తొలి భారీ బహిరంగ సభ ఇదే. 'నేను మళ్లీ చెబుతున్నా.. డీఎంకే ఒక దుష్టశక్తి, టీవీకే స్వచ్ఛమైన శక్తి. ఈ పోరాటం ఈ రెండింటి మధ్యే జరుగుతుంది' అని స్పష్టం చేశారు. డీఎంకేకు, సమస్యలకు ఫెవికాల్తో అంటించినంత సంబంధం ఉంది. వాటి ని వేరు చేయలేం అంటూ ఎద్దేవా చేశారు.

1300మంది పోలీసులతో భద్రత

కరూర్ విషాదం పునరావృతం కాకుండా ఈ సభకు పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. సుమారు 35,000 మంది హాజరవుతారని అంచనా వేసి, 1300 మందికి పైగా పోలీసులను మోహరించారు.

# మా పాలనపై ఇది ప్రజల తీర్పు

%హైదరాబాద్, **డిసెంబర్, 17 తరంగాలు:**

మూడు దశల్లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అద్భుతమైన ఫలితాలు సాధించిందని, ఇవే ఫలితాలు 2029 అసెంబ్లీ ఎన్నికల్లో పునరావృతమవుతాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. రాష్ట్రంలోని 94 శాసనసభా నియోజకవర్గాల్లో పంచాయతీ ఎన్నికలు జరిగితే 87 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అధిక్యత సాధించింద న్నారు. ఇక బీఆర్‌ఎస్ ఆరు నియోజకవర్గాలు (జనగాం, సిద్దిపేట, సిరిసిల్ల, సిర్పూర్ కాగజ్‌నగర్, దుబ్బాక, హుజూరాబాద్), బీజేపీ ఒక నియోజకవర్గంలో (ముథోల్) ఎక్కువగా సర్పంచ్ స్థానాలను ల్లో విజయం సాధించాయని సీఎం పేర్కొన్నారు.రాష్ట్రంలోని 12,728 గ్రామాలకు గాను 12,702 గ్రామాల్లో ఎన్నికలు జరిగాయని, కాంగ్రెస్ పార్టీ 66 శాతం సీట్లను గెలుచుకుందన్నారు. తాము అధికారంలోకి వచ్చాక రెండేళ్ల తర్వా త ప్రజల వద్దకు వెళ్లితే సంపూర్ణమైన విశ్వా సం ప్రకటించారని, ఇది ప్రజాపాలనపై ప్రజ లు ఇచ్చిన తీర్పు అని చెప్పారు. గజ్వేల్ ని యోజకవర్గ ప్రజలు కేసీఆర్‌ను తిరస్కరించారని, అక్కడ కాంగ్రెస్ పార్టీనే మెజార్టీ స్థానా లు గెలుచుకున్నదని సీఎం పేర్కొన్నారుపార్టీ కోసం కష్టపడి పనిచేసిన పార్టీ కార్యకర్తలకు అభినందనలు, కాంగ్రెస్‌ను ఆశీర్వదించిన ప్రజలకు కృతజ్ఞతలు అని అన్నా రు. ఎన్నికలు సజావుగా నిర్వహించిన అధికారులకు అభినందనలు తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి గురువారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు దామోదర రాజనరసింహ, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సీతక్క తదితరులతో కలిసి మీడియాతో మాట్లాడారు.'మూ డు విడతలుగా జరిగిన 12,702 పంచాయతీలకు గా ను కాంగ్రెస్ పార్టీ 7,527, స్థానాల్లో, కాంగ్రెస్ రెబల్స్ 808 స్థానాల్లో గెలుపొందారని సీఎం చెప్పారు. 'మొత్తం 8,335 పంచాయతీలను కాంగ్రెస్, కాంగ్రెస్ రెబల్స్ సాధించా రు. బీఆర్‌ఎస్, బీజేపీ ఒక కూటమిగా ఈ ఎన్నికల్లో పోటీ చేశాయి. 3,511 స్థానాలు బీఆర్‌ఎస్, 710 స్థానాలు బీజేపీ గెలుచుకున్నాయి. బీఆర్‌ఎస్, బీజేపీ కూ టమి కలిసి మొత్తం 4,221 పంచాయతీలు (33 శాతం) గెలుచ్చుకున్నాయి. సీపీఐ, సీపీఎం, ఇతరు లు కలిసి 146 పంచాయతీలు, అంటే ఒక శాతం గెల్చుకున్నారు' అని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారుమా బాధ్యతను పెంచాయి.ఈ ఫలితాలను చూసి బీఆర్‌ఎస్ నేతలు అద్భుతమని అనుకుంటే సంతోషమని, మీ రు కోరుకున్నట్లే ఈ అద్భుతం 2029లో కూ డా జరుగుతుందని సీఎం రేవంత్‌రెడ్డి జో స్యం చెప్పారు. 2/3 మెజార్టీతో 2029లో తిరిగి కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, బీఆర్‌ఎస్‌కు 1/3తోనే సరిపెట్టుకుంటుందన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, సీపీఐ కలిపి పోటీచేస్తే బీఆర్‌ఎస్ కంటే ఎక్కువగా 21 నియోజకవర్గాల్లో గెలిచామని, ఇప్పుడు 87 అసెంబ్లీ నియోజకవర్గాల్లో అధిక్యత సాధించామన్నారుకాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పట్టణ ప్రాంతాల్లో జరిగిన ఉప ఎన్నికలు కంటోన్మెంట్, జూబ్లీహిల్స్‌లోనూ కాంగ్రెస్‌కు స్పష్టమైన తీర్పు ఇచ్చారని చెప్పారు. ఉప ఎన్నికల సమయంలో రెఫరెండమని ప్రకటించిన బీఆర్ ఎస్ ఎక్కడపోయిందని సీఎం నిలదీశారు. తాము ప్రజలకు ఎల్లవేలా అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరిస్తామని సీఎ రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఈ పంచాయతీ ఫలితాలు తమ బాధ్యతను మరింత పెంచాయన్నారు. ఏడో గ్యారెంటి కూడా..కాంగ్రెస్ ప్రభుత్వానికి సంక్షేమం, అభివృద్ధి ప్రధానమని, తాము అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో సమపాలన అందించామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటిలే కాకుండా స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం అనే ఏడో గ్యారెంటీని కూడా అమలు చేస్తున్నట్లు తెలిపారు. తమ ప్రభుత్వంలో ప్రతిపక్షాలపై కక్ష సాధింపు చర్యలు లేవని, ప్రజాస్వామ్యబద్ధంగా పాలన అందిస్తున్నట్లు చెప్పారుపంచాయతీ ఎన్నికల్లో అన్ని పార్టీల ప్రజలు స్వేచ్ఛగా ప్రజల్లోకి వెళ్లి ఓట్లు అడిగారని, ప్రజలు స్వేచ్ఛగానే తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని చెప్పారు. ప్రభుత్వం ఎక్కడ కూడా అధికార దుర్వినియోగానికి పాల్పడలేని, ఎన్నికలను ప్రభావితం చేయలేదని చెప్పారు. తమ ప్రభుత్వం ఈ రెండేళ్లలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిందన్నారుకొత్త రేషన్ కార్డులు, సన్న బియ్యం, రైతు రుణమాఫీ, రైతు భరోసా, సన్న వరికి రూ. 500 బోనస్, వరి ధాన్యం పూర్తిగా కొనుగోలు, పేదలకు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్, రూ. 500లకే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సున్నా వడ్డీతో రుణాలు, 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లు, ఎస్సీ వర్గీకరణ, కుల గణన, 61 వేల ఉద్యోగాలు, మూతపడిన పాఠశాలు తెరవడం, టీచర్ల నియాయం వంటి కార్యక్రమాలు చేపట్టామన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం పేరు మార్చిన మోదీ ప్రభుత్వం ప్రజలకు ఉపాధి అందకుండా కుట్ర చేస్తోందని సీఎం మండిపడ్డారు. కేటీఆర్‌ను తప్పించాలని హరీష్‌రావు కుట్ర..కాంగ్రెస్ పార్టీకి ఓడితే కుంగిపోవడం, గెలిస్తే పొంగిపోవడం అనేది ఉండదని సీఎం అన్నారు. బీఆర్‌ఎస్ నాయకులకు అధికారంపోయినా, పంచాయతీ ఎన్నికల్లో ఓడినా అహంకారం తగ్గడం లేదని దుయ్యబట్టారు. ఒకాయన కడుపులో మూసీ కంటే ఎక్కువగా విషం కనిపిస్తోందన్నారు. ఇప్పటికైనా అసూయను తగ్గించుకుని బాధ్యాతాయుతమైన ప్రతిపక్షంగా వ్యవహరించి తెలగాణకు నష్టం జరగకుడా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారకేటీఆర్ నాయకత్వంలో పార్టీ అన్ని ఎన్నికల్లో ఓడుతున్నదని హరీష్‌రావు ప్రచారం చేస్తున్నట్లుగా చెబుతున్నారని తెలిపారు. పార్టీ పదవి నుంచి కేటీఆర్‌ను తప్పించేందుకు హరీష్‌రావు కుట్ర చేస్తున్నట్లుగా సోషల్ మీడియాలో ప్రచారం జరగుతోందన్నారు. ప్రజాస్వామిక కాంగ్రెస్ పార్టీతోనే ప్రజలకు రక్షణ ఉంటుందని సీఎం స్పష్టం చేశారు.స్పీకర్ నిర్ణయంపై స్పందించం..ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై స్పీకర్ తీసుకున్న నిర్ణయానికి ఒక రాజకీయ పార్టీగా తాము స్పందించమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. స్పీకర్ తీర్పు నచ్చకపోతే కోర్టుకు వెళ్లొచ్చన్నారు. స్పీకర్ తీర్పుపై విమర్శలు చేయడం.. వారి అవగాహన రాహిత్యానికి తాను జాలిపడుతున్నానని అన్నారు. 'అసెంబ్లీ సమావే శాల్లోనే హరీష్‌రావు తమ పార్టీకి 37 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు.. మా సంఖ్యా బలాన్ని బట్టి మాట్లాడేందుకు సమయం కావాలని కోరారు. సభ ముగింపులోనూ ఏ పార్టీ నుంచి ఎంత మందిఎంత సమ యం తీసుకున్నారని బులెటెన్ కూ డా ఇస్తారు. అంతేకాకుండా ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొన్న ఎమ్మెల్యేల నుంచి రూ. 5 వేలు బీఆర్‌ఎస్ఎల్పీ ఖాతాలో జమఅవుతు న్నాయి. వారి పేరు మీద మైకులు, మాటలు, వాటాలు కావాలి.. ఇప్పు డు వాళ్లు మా పార్టీ వాళ్లు కాదంటున్నారు. ఎమ్మెల్యే నాగేందర్ అంశం ఆయనే చెబుతాడు. ' అని సీఎం పే ర్కొన్నారు. ప్రధాని మార్పు అనే అంశం తనకు తెలియదని, ఆ పార్టీ చూసుకుంటుందని మీడియా అడిగిన ప్రశ్నకు సీఎం సమాధాన మిచ్చారుప్రాజెక్టులపై అసెంబ్లీలో చర్చకు రెడీ..కృష్ణా, గోదావరి బేసినల్లోని ప్రాజెక్టులపై అసెంబ్లీలో చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, కేసీఆర్ ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా ప్రభుత్వానికి ఒక లేఖ రాస్తే ప్రత్యేక అసెంబ్లీలో సమావేశాలు మూడు, నాలుగు రోజుల ఏర్పాటుచేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. సాగునీటి ప్రాజెక్టులపై తెలంగాణలో భవన్‌లో సమావేశం ఏర్పాటుచేస్తున్న అంశంపై మీడియా ప్రశ్నించగా, సీఎంపై విధంగా సమాధానమిచ్చారుకేసీఆర్ హయాంలోనే కృష్ణా జలాల్లో అన్యాయం, ద్రోహం జరగిందని, తెలంగాణకు 299 టీఎంసీలు చాలని, ఏపీ ప్రభుత్వం 599 టీఎంసీలు తీసుకునేలా ఒప్పుకున్నారని, దీనిని ఆధారాలతో సహా అసెంబ్లీలో నిరూపిస్తామని రేవంత్‌రెడ్డి తెలిపారు. తాము అధికారంలోకి వచ్చాకనే తెలంగాణకు రావాల్సిన హక్కులను సాధించామన్నారు.

### ఫిరాయింపు ఎమ్మెల్యేలపై

## అనర్హత పిటిషన్లు కొట్టివేత

మొదటి పేజి తరువాయి

మహిపాల్ రెడ్డి, తెల్లం వెంకట్రావు, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, ప్రకాశ్ గౌడ్‌లపై వచ్చిన ఫిరాయింపు ఆరోపణలకు సరైన ఆధారాలు లేవని స్పీకర్ స్పష్టం చేశారు. దీంతో వీరిపై అనర్హత వేటుకు నిరాకరించారు.బీఆర్‌ఎస్ పార్టీ తరఫున మొత్తం పది మంది ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించారంటూ స్పీకర్‌కు ఫిర్యాదులు అందాయి. అయితే నెలలపాటు వీటిపై ఎలాంటి విచారణ జరపకుండా వ్యవహారం సాగదీసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు పలువురు ఎమ్మెల్యేలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఫిరాయింపు పిటిషన్లపై విచారణలో జరుగుతున్న జాప్యంపై సుప్రీంకోర్టు ఇప్పటికే పలుమార్లు అసంతృప్తి వ్యక్తం చేసింది.సుప్రీంకోర్టు జూలై 31న మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినా, అక్టోబర్ 21తో గడువు ముగిసినా స్పీకర్ తేల్చకపోవడంపై తీవ్ర వ్యాఖ్యలు చేసింది. స్పీకర్ కోర్టు ధిక్కరణకు పాల్పడ్డారంటూ మండిపడింది. గత నెల 17న నాలుగు వారాల్లోగా విచారణ పూర్తి చేయాలని తుది గడువు విధిస్తూ, నిర్ణయం తీసుకోకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. ఈ నేపథ్యంలో డిసెంబర్ 18లోగా నిర్ణయం వెలువడకపోతే కోర్టు ధిక్కరణ చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందన్న పరిస్థితి నెలకొంది. దీంతో హడావుడిగా ఈ తీర్పు వెలువడిందన్న చర్చ రాజకీయ వర్గాల్లో జరుగుతోంది.ఇప్పటివరకు ఐదుగురు ఎమ్మెల్యేలపై మాత్రమే నిర్ణయం తీసుకున్నామని, మిగిలిన అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకోవడానికి మరికొంత సమయం కావాలని స్పీకర్ సుప్రీంకోర్టును కోరే అవకాశం ఉందని కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి. మరోవైపు పది మంది ఎమ్మెల్యేలకు గతంలో నోటీసులు జారీ చేయగా, ఎనిమిది మంది మాత్రమే సమాధానాలు ఇచ్చారు. స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పీకర్‌ను కలిసి మరికొంత సమయం కోరగా, దానం నాగేందర్ ఇప్పటివరకు స్పందించలేదు. ఈ పరిణామాల నేపథ్యంలో గురువారం జరిగే సుప్రీంకోర్టు విచారణపై రాజకీయంగా తీవ్ర ఆసక్తి నెలకొంది

## వీబీ జీ రామ్ జీకి లోక్‌సభ ఆమోదం!

మొదటి పేజి తరువాయి

బిల్లును తీవ్రంగా వ్యతిరేకించారు. బిల్లుకు వ్యతిరేకంగా సభలో ఆందోళన చేపట్టారు. ఈ పథకానికి మహాత్మా గాంధీ పేరును తొలగించడం అంటే జాతిపితను అవమానించడమేనని, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ బిల్లుతో రాష్ట్రాలపై మరింత భారం పడుతుందని ఆరోపించారుపేర్లు మార్చే దురుద్దేశం ప్రతిపక్షాలదే పేర్లు మార్చాలనే ఉద్దేశం కేవలం ప్రతిపక్ష పార్టీలకు మాత్రమే ఉందని కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ విపక్షాలపై విరుచుకుప డ్డారు. 'వీబీ జీ రామ్ జీ' బిల్లును సమర్థించిన కేంద్రమంత్రి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పథకాలకు నెహ్రూ పేరును పెట్టిందని గుర్తుచేశారు. ఇప్పుడు ఎన్డీయే ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తోందని విమర్శించారు.2009 ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని మహాత్మాగాంధీ పేరును నరేగా(ఎన్ఆర్ఈజీఏ)లో చేర్చారని కేంద్రమంత్రి నొక్కి చెప్పారు. ప్రభుత్వానికి పేర్లు మార్చాలనే దురుద్దేశం ఉందంటూ ప్రియాంక గాంధీ చేసిన వ్యాఖ్యలను సైతం ఆయన ఖండించారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని తమ ప్రభుత్వం కేవలం పనిపై మాత్రమే దృష్టి పెడుతోందని చెప్పుకొచ్చారు. అందరితో చర్చించిన తర్వాతే కొత్త చట్టాన్ని తీసుకువచ్చామని కేంద్రమంత్రి స్పష్టం చేశారు'ఉపాధిహామీ' పేరు మార్చొద్దుమహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టం ను రద్దు చేసి 'వికసిత్ భారత్ రోజ్ గార్, ఆజీవికా హామీ మిషన్ గ్రామీణ్ ( వీబీ-జీ రామ్ జీ ) బిల్లు -2025ను కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టడాన్ని తెలంగాణ ఎంపీలు తీవ్రంగా వ్యతిరేకించారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాలలో భాగంగా గురువారం కాంగ్రెస్ అధిష్ఠానం పిలుపుమేరకు ఆ పార్టీ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ, విపక్ష ఎంపీలతో కలిసి పార్లమెంట్ ఎదుట నిరసన తెలిపాంఉపాధి హామీ పథకం రద్దు, జాతిపిత మహాత్మాగాంధీ పేరు తొలగింపును తీవ్రంగా ఖండించారు. నిధుల ఆర్థిక భారాన్ని రాష్ట్రాలపై వేయబోతున్న వీబీ జీ రామ్ జీ పథకం వద్దే వద్దు అంటూ..ప్లకార్డులు చేతబట్టి నినాదాలతో హోరెత్తించారు. పేద రాష్ట్రాలు ఆర్థిక భారాన్ని భరించలేవని, పేదలకు అండగా నిలుస్తున్న ఇకనైనా తన తీరు మార్చుకోవాలని డిమాండ్ చేశారు. ఎంపీలు మల్లు రవి, శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, బలరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.రాష్ట్రాలపై మరింత ఆర్థిక భారం: ప్రియాంక గాంధీ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 'వీబీ జీ రామ్ జీ' బిల్లు వలన రాష్ట్రాలపై మరింత ఆర్థిక భారం పడుతుందని ప్రియాంక గాంధీ అన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper



## పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియ పరిశీలన



**వరంగల్ ప్రతినిధి,18 డిసెంబర్, తరంగాలు:**
జిల్లాలో జరుగుతున్న మూడవ దశ గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వెబ్‌కాస్టింగ్ కంట్రోల్ రూమ్ నుండి జరుగుతున్న పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియను జిల్లా ఎన్నికల పరిశీలకులు బాలమాయాదేవి, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద నిశితంగా పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూమూడవ విడతలోనర్సంపేట, ఖనాపూర్, చెన్నారావుపేట, నెక్కొండ మండలాల్లోని గుర్తించిన 110 సేన్సిటివ్, 282 క్రిటికల్ పోలింగ్ కేంద్రాల పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియ ను జిల్లా కలెక్టర్ కార్యాలయంతో పాటు రాష్ట్ర ఎన్నికల అధికారి కార్యాలయం నేరుగా వెబ్‌కాస్టింగ్ ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. అలాగే, ఈ నాలుగు మండలాలకు సూక్ష్మ పరిశీలకులను (మైక్రో అబ్జర్వర్లు) నియమించి, పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగేలా పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి, డిపిఓ కల్పన, జిల్లా నోడల్ అధికారులు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

ఇంటి పనివాళ్లపై జాగ్రత్తలు

## అవసరం: పోలీసుల సూచన

- ఉద్యోగులే నిందితులు
రూ.31 లక్షల విలువైన
బంగారం, వెండి స్వాధీనం
- కారానా, బొల్లారం పోలీసుల సమర్థ దర్యాప్తు



**హైదరాబాద్, డిసెంబర్ 18 (తరంగాలు ప్రతినిధి):**
ఉత్తర మండల పరిధిలోని కారా?నా, బొల్లారం పోలీస్ స్టేషన్ల పరిధిలో జరిగిన రెండు గృహ దొంగతనాల కేసులను పోలీసులు విజయవంతంగా ఛేదించారు. ఈ కేసుల్లో నిందితులను అరెస్ట్ చేసి, సుమారు రూ.31 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. గృహ సహాయకులే నమ్మకద్రోహానికి పాల్పడటం ఈ కేసుల్లో వెలుగులోకి వచ్చింది.కారా?నా పోలీస్ స్టేషన్ పరిధిలో పనిచేస్తున్న ఒక గృహ సహాయకురాలు, ఆమె భర్త కలిసి యజమాని ఇంట్లో నుంచి పలుమార్లు బంగారు ఆభరణాలు, బంగారు బిస్కెట్లు దొంగిలించినట్లు దర్యాప్తులో తేలింది. ఈ ఘటనలో నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు 24.2 తులాల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులను న్యాయస్థానానికి హాజరుపరిచి, న్యాయహిరాసతకు తరలించారు.అదేవిధంగా బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలో మరో గృహ సహాయకురాలు పనిచేసే ఇంట్లో నుంచి బంగారు, వెండి ఆభరణాలు దొంగిలించినట్లు గుర్తించారు. ఈ కేసులో నిందితురాలిని అరెస్ట్ చేసి, 7.1 తులాల బంగారం, 61 తులాల వెండిని పోలీసులు రికవరీ చేశారు. రెండు కేసుల్లోనూ ఆధారాలతో కూడిన విచారణ జరిపి నిందితులను పట్టుకున్నట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా పోలీసులు ప్రజలకు కీలక సూచనలు చేశారు. ఇంటి పనివాళ్లను నియమించుకునే ముందు వారి వివరాలు పూర్తిగా పరిశీలించాలని, విలువైన ఆభరణాలను సురక్షితంగా తాళం వేసి ఉంచాలని సూచించారు. అనుమానాస్పద కార్యకలాపాలు కనిపించిన వెంటనే డయల్ 100కు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రజల సహకారంతోనే ఇలాంటి నేరాలకు అడ్డుకట్ట వేయడం సాధ్యమని పోలీసులు స్పష్టం చేశారు.

### సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు సభ్యులకు సన్మానం



వర్ధన్నపేట ప్రతినిధి, డిసెంబర్ 17,తరంగాలు : ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన సినపెల్లి రాజు ఉప్పరపల్లి గ్రామ సర్పంచ్ గా,ఉప సర్పంచ్ గా ఆగపాటి రాజు, తో పాటు 8 మంది వార్డు మెంబెర్స్ గా విజయం సాధించారు. ఈ సందర్భంగా బుధవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ను సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు విజయం సాధించిన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులను అభినందించి, శాలువా కప్పి సన్మానించారు ఈ కార్యక్రమంలో గ్రామ ఇంచార్జి డాక్టర్ కొండేటి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఆరెల్లి స్రవంతి అంజన్ రావు, మాజీ ఉపసర్పంచ్, మాజీ ఎంపీటీసీ లు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు, ముఖ్య నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# నేర నియంత్రణలో సరిహద్దులు అడ్డుకాకూడదు: సీపీ వీసీ సజ్జనర్

హైదరాబాద్, **డిసెంబర్, 17 తరంగాలు::**
హైదరాబాద్ మహానగరంలో నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో పోలీస్ స్టేషన్‌లు, కమిషనరేట్ల సరిహద్దులు అడ్డుకాకూడదని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ స్పష్టం చేశారు. నేరం జరిగిన వెంటనే స్పందించి బాధితులకు తక్షణ న్యాయం అందించేందుకు 'జీరో డిలే' విధానాన్ని క్షేత్రస్థాయిలో పకడ్బందీగా అమలు చేయాలని ఆయన ఆదేశించారు. బంజారాహిల్స్‌లోని తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌లో బుధవారం మూడు కమిషనరేట్ల ఉన్నతాధికారులతో సమన్వయ సమావేశం జరిగింఈ సమావేశానికి హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్ అధ్యక్షత వహించగా, సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి, రాచకొండ సీపీ సుధీర్‌బాబు పాల్గొన్నారు. నగర భద్రత, నేరస్థుల కదలికలు, ట్రాఫిక్ సమస్యలపై విస్తృతంగా చర్చించారు. నేరస్తులు ఒక కమిషనరేట్ పరిధిలో నేరం చేసి మరో పరిధిలోకి తప్పించుకుంటున్న నేపథ్యంలో, పరిధుల పేరుతో కాలయాపన జరగకుండా సమీపంలోని పోలీసులే వెంటనే చర్యలు తీసుకోవాలని సజ్జనర్ సూచించారురౌడీషీటర్లు, పాత నేరస్తుల కదలికలపై మూడు కమిషనరేట్ల పోలీసులు ఉమ్మడి నిఘా ఉంచాలని, ఇంటెలిజెన్స్ సమాచారాన్ని పరస్పరం పంచుకోవాలని నిర్ణయించారు. నేరస్థులు తరచూ నివాసాలు మారుస్తున్నందున వారి కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేలా బలమైన సమాచార మార్పిడి వ్యవస్థ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే వారాంతాల్లో మద్యం సేవించి వాహనాలు నడిపే వారు ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి తప్పించుకోకుండా ఏకకాలంలో ఉమ్మడి తనిఖీలు నిర్వహించాలని తెలిపారు.నగర ట్రాఫిక్ నిర్వహణపై కూడా కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మూడు కమిషనరేట్ల పరిధిలో నిబంధనలను కఠినంగా అమలు చేయాలని, భారీ వాహనాల నో ఎంట్రీ సమయాలను ఏకరీతిగా పాటించాలని నిర్ణయించారు. సరిహద్దు జంక్షన్ల వద్ద సిగ్నల్ టైమింగ్స్‌పై రియల్ టైమ్ సమన్వయం ఉండాలన్నారు. ప్రైవేట్ ట్రావెల్ బస్సుల వల్ల ఏర్పడుతున్న ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా సంయుక్తంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. నేరస్తులకు సరిహద్దులు లేనప్పుడు పోలీసులకు కూడా ఉండకూడదని, మూడు కమిషనరేట్లు ఒకే బలగంలా పనిచేస్తేనే నేరాలను పూర్తిగా అరికట్టగలమని సీపీ వీసీ సజ్జనర్ స్పష్టం చేశారు

# నేరాలు పెరుగుతున్నాయి

మొదటి పేజి తరువాయి

వచ్చాయని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ సందర్భంగా ముఖ్యమంత్రితో ప్రస్తావించారు. విశాఖ జోన్‌లో ఇలాంటివి ఎక్కువగా జరుగుతున్నాయని, రాజకీయ నాయకుల ప్రమేయం వల్ల అధికారులు కూడా ఏమీ మాట్లాడలేకపోతున్నారని చెప్పారు. భూ వివాదాల్లో రాజకీయ జోక్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించొద్దని జిల్లా కలెక్టర్లు, ఎస్పిలను చంద్రబాబు ఆదేశించారు.విశాఖపట్నం, విజయనగరం, అనకాపల్లి తదితర జిల్లాల్లో రాజకీయ నాయకుల జోక్యంపై ఫిర్యాదులు రాకూడదని చెప్పారు. ఎవరి మీద ఫిర్యాదు వచ్చినా వదిలిపెట్టొద్దని ఆదేశించారు. 22ఎ భూములను అడ్డం పెట్టుకుని వివాదాలు సృష్టించే వారిపై పిడి యాక్ట్ పెట్టాలని ఆదేశించారు. అసంబద్ధంగా చలానాలు వేసి ప్రజలను ఇబ్బందులు పెట్టొద్దని సూచించారు. రౌడీయిజంపై కఠిన చర్యలు తీసుకోవాలని, పేరుమోసిన(నోటోరియస్) రౌడీలను రాష్ట్ర బహిష్కరణ చేయాలని ఆదేశించారు. సోషల్ మీడియాలో జరిగే ఫేక్ ప్రచారాలు, వ్యక్తిత్వ హననాలపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీనిపై మంత్రివర్గ ఉపసంఘంతో పాటు పోలీసులు, నిపుణులతో కూడిన బృందం ఏర్పాటు చేయాలని సూచించారు. తీరభద్రతకు తక్షణం బోట్లు కొనుగోలు చేయాలని ఆదేశించారఈ సారి జరగనున్న కలెక్టర్ల సదస్సు నాటికి జిల్లాలోని టాప్-3 నేరాలను ఏ విధంగా కట్టడి చేశారనే అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వాలని చెప్పారు. నేరాల శాతం తగ్గి శిక్షల శాతం పెరగాలని చెప్పారునిర్లిప్తంగా ఉండటం సరికాదు: పవన్ కళ్యాణ్నేరాల పట్ల నిర్లిప్తంగా ఉండటం సరికాదని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. విశాఖపట్నంలో కొందరు ఆకస్మికంగా చేసిన దాడిని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని చెప్పారు. అధికారంలోకి ఉండి కూడా ఏమీ చేయటం లేదనే విమర్శలు ఎదుర్కొంటున్నామని అన్నారు. రాష్ట్రం 15శాతం వృద్ధి రేటు సాధించాలంటే శాంతిభద్రతలు చాలా ముఖ్యమని చెప్పారు.. మతం పేరుతో విపరీతమైన సౌండ్ పెట్టి కార్యక్రమాలు, వేడుకలు, ప్రార్ధనలు చేయడం తప్పని తెలిపారు. ఎక్కడైనా చట్టం, సుప్రీకోర్టు ఆదేశం మాత్రమే ఉంటాయని తెలిపారు. నిర్దేశించిన డెసిబుల్స్‌లోనే సౌండ్ ఉండాలని, ఇందుకు సంబంధించి ఉన్న సుప్రీంకోర్టు ఉత్తర్వులను అమలు చేయాలని చెప్పారు5.5శాతం తగ్గిన క్రైమ్ రేటు:డిజిపిరాష్ట్రంలో నేరాలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయని డిజిపి హరీష్ కుమార్ గుప్తా చెప్పారు. గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది నేరాల్లో 5.5శాతం తగ్గుదల నమోదైందని చెప్పారు. 2023 డిసెంబర్ నుంచి 2024 నవంబర్ వరకు 1,10,111 నేరాలు నమోదైతే డిసెంబర్ 2024 నుంచి 202నవంబర్ మధ్య కాలంలో 1,04,095 నేరాలునమోదయ్యాయని చెప్పారు. ప్రధానంగా 16 జిల్లాల్లో నేరాలు చాలా తక్కువగా నమోదయ్యాయని చెప్పారు. గొడవలు, అల్లర్లు వంటి సంఘటనలు గణనీయంగా తగ్గాయని తెలిపారు. ఎస్సి,ఎస్టిలపైన నేరాలు గతేడాదితో పోల్చితే 22.35శాతం తగ్గాయని పేర్కొన్నారు. మహిళల భద్రత కూడా పెరిగిందని, మహిళలపై నేరాలు 4శాతం తగ్గాయని వెల్లడించారు. పోలీస్ శాఖ విశేష కృషి చేసి ఫలితాలు రాబడుతోందని చెప్పారు. నాలుగు నెలల కాలంలో మొత్తం 2,483 మంది అదృశ్యమైన మహిళల ఆచూకీ కొనుగొన్నామని, అందులో 1,777 మంది యువతులు ఉన్నారని వివరించారు

## సిర్పూర్‌లో మావోయిస్టుల అరెస్టులపై తీవ్ర విమర్శలు

**ఆదిలాబాద్, డిసెంబర్ 18 (తరంగాలు ప్రతినిధి):**
ఆదిలాబాద్ జిల్లా సిర్పూర్ ప్రాంతంలో 16 మంది మావోయిస్టులను పోలీసులు అరెస్ట్ చేయడంపై మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా స్పందించింది. ఈ అరెస్టులను ఖండిస్తూ పార్టీ అధికార ప్రతినిధి జగన్ పేరుతో ఒక లేఖను విడుదల చేసింది. కకర్ బుడ్డి, బాబ్జీ పేట్ గ్రామాల సమీపంలో నిరాయుధంగా ఉన్న తమ సభ్యులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారని లేఖలో ఆరోపించింది. ఈ చర్య తెలంగాణలో కొనసాగుతున్న ప్రజాస్వామ్య వాతావరణానికి తీవ్ర ఎదురుదెబ్బగా అభివర్ణించింది.రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రూపొందించిన 'కగార్' యుద్ధానికి మద్దతు ఇవ్వకూడదని మావోయిస్టు పార్టీ విజ్ఞప్తి చేసింది. కేంద్ర ప్రభుత్వం 'మావోయిస్టు ముక్త్', 'ప్రతిపక్ష ముక్త్' లక్ష్యాలతో ఈ యుద్ధాన్ని అమలు చేస్తోందని ఆరోపించింది. ఇది ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమైన చర్యల శ్రేణిలో భాగమని లేఖలో పేర్కొంది.'ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్, ఏక్ చునావ్, ఏక్ పార్టీ' వంటి నినాదాల ద్వారా దేశంలోని ఇతర రాజకీయ పార్టీలను నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతోందని మావోయిస్టు పార్టీ ఆరోపించింది. ఎన్నికల కమిషన్, కోర్టులు, సీబీఐ, ఎన్ఐఏ వంటి రాజ్యాంగ సంస్థలను కేంద్ర ప్రభుత్వం తన ఆధీనంలోకి తీసుకుని పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తోందని విమర్శించింది. దీనికి బీహార్ ఎన్నికలే తాజా ఉదాహరణగా పేర్కొంది.
బీజేపీ విధానాలు కార్పొరేట్ శక్తులకు మాత్రమే మేలు చేస్తున్నాయని లేఖలో ఆరోపణలు చేశారు. తెలంగాణలో ప్రశాంత వాతావరణం కొనసాగాలంటే ప్రతిపక్ష రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు ఈ అరెస్టులకు వ్యతిరేకంగా ఆందోళనలు చేపట్టాలని మావోయిస్టు పార్టీ పిలుపునిచ్చింది. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం సంఘటిత పోరాటాలు అవసరమని లేఖలో పేర్కొన్నారు

## నేర నియంత్రణలో సరిహద్దులు అడ్డుకాకూడదు: సీపీ వీసీ సజ్జనర్

- మూడు కమిషనరేట్ల సమన్వయంతో 'జీరో డిలే' అమలు
- నేరస్తులపై ఉమ్మడి నిఘా, ట్రాఫిక్‌పై కఠిన చర్యలు
- లక్ష్యం ఒక్కటే %-% సేఫ్ హైదరాబాద్

**హైదరాబాద్, డిసెంబర్ 18 (తరంగాలు ప్రతినిధి):**
హైదరాబాద్ మహానగరంలో నేర నియంత్రణ, శాంతిభద్రతల ఎ?రిరక్షణ విషయంలో పోలీస్ స్టేషన్‌లు, కమిషనరేట్ల సరిహద్దులు అడ్డుకాకూడదని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ స్పష్టం చేశారు. నేరం జరిగిన వెంటనే స్పందించి బాధితులకు తక్షణ న్యాయం అందించేందుకు 'జీరో డిలే' విధానాన్ని క్షేత్రస్థాయిలో పకడ్బందీగా అమలు చేయాలని ఆయన ఆదేశించారు. బంజారాహిల్స్‌లోని తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌లో బుధవారం మూడు కమిషనరేట్ల ఉన్నతాధికారులతో సమన్వయ సమావేశం జరిగింది.ఈ సమావేశానికి హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్ అధ్యక్షత వహించగా, సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి, రాచకొండ సీపీ సుధీర్‌బాబు పాల్గొన్నారు. నగర భద్రత, నేరస్థుల కదలికలు, ట్రాఫిక్ సమస్యలపై విస్తృతంగా చర్చించారు. నేరస్తులు ఒక కమిషనరేట్ పరిధిలో నేరం చేసి మరో పరిధిలోకి తప్పించుకుంటున్న నేపథ్యంలో, పరిధుల పేరుతో కాలయాపన జరగకుండా సమీపంలోని పోలీసులే వెంటనే చర్యలు తీసుకోవాలని సజ్జనర్ సూచించారు.రౌడీషీటర్లు, పాత నేరస్తుల కదలికలపై మూడు కమిషనరేట్ల పోలీసులు ఉమ్మడి నిఘా ఉంచాలని, ఇంటెలిజెన్స్ సమాచారాన్ని పరస్పరం పంచుకోవాలని నిర్ణయించారు. నేరస్థులు తరచూ నివాసాలు మారుస్తున్నందున వారి కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేలా బలమైన సమాచార మార్పిడి వ్యవస్థ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే వారాంతాల్లో మద్యం సేవించి వాహనాలు నడిపే వారు ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి తప్పించుకోకుండా



ఏకకాలంలో ఉమ్మడి తనిఖీలు నిర్వహించాలని తెలిపారు.నగర ట్రాఫిక్ నిర్వహణపై కూడా కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మూడు కమిషనరేట్ల పరిధిలో నిబంధనలను కఠినంగా అమలు చేయాలని, భారీ వాహనాల నో ఎంట్రీ సమయాలను ఏకరీతిగా పాటించాలని నిర్ణయించారు. సరిహద్దు జంక్షన్ల వద్ద సిగ్నల్ టైమింగ్స్‌పై రియల్ టైమ్ సమన్వయం ఉండాలన్నారు. ప్రైవేట్ ట్రావెల్ బస్సుల వల్ల ఏర్పడుతున్న ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా సంయుక్తంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. నేరస్తులకు సరిహద్దులు లేనప్పుడు పోలీసులకు కూడా ఉండకూడదని, మూడు కమిషనరేట్లు ఒకే బలగంలా పనిచేస్తేనే నేరాలను పూర్తిగా అరికట్టగలమని సీపీ వీసీ సజ్జనర్ స్పష్టం చేశా

కార్యకర్తలను కంటికి

## రెప్పలా కాపాడుకుంటాం

మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి



**వరంగల్ ప్రతినిధి, డిసెంబర్ 18,తరంగాలు :**
న్ని కష్టాలు ఎదురైనా కాంగ్రెస్ పార్టీ జెండాను మోస్తూ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నటువంటి కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు తెలిపారు.బుధవారం వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని ఓ సిటీ క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి వినతులను విజ్ఞప్తులను స్వీకరించారు. ప్రజలు క్యాంప్ ఆఫీస్ చేరుకుని తమ సమస్యలను విన్నవించారు. వారి సాధక బాధకాలను సహృదయంతో విన్న మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి సంబంధిత పలువురు అధికారులతో అప్పటికప్పుడే ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి మాట్లాడుతూ ఏ సమస్య ఉన్న ఇలాంటి పైరవీలు చేయకుండా ఆఫీస్ కి వచ్చి తనను నిర్భయంగా సంప్రదించవచ్చని ప్రజలకు స్పష్టం చేశారు. బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. ప్రభుత్వాలు మారిన ఎన్ని కష్టనష్టాలు ఎదురైనా కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని భుజాన పార్టీ జెండా మోస్తూ పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నటువంటి కార్యకర్తలకు సరైన గుర్తింపు వచ్చేలా వారికి కావలసిన పదవులను దక్కేలా చేస్తానని ఈ సందర్భంగా కొండ మురళి తెలిపారు. అందరం కలిసి మెలిసి ఉండాలని ఐక్యమత్యం చాటాలన్నారు. కార్యకర్తలకు నాయకులకు పార్టీ పరంగా గౌరవ మర్యాదలు దక్కే విధంగా తాను పాటు పడతానని ఈ సందర్భంగా తెలిపారు. కొండా దంపతులు వరంగల్ ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటారని ఎలాంటి ఆపద సమయాల్లోనైనా కొండా దంపతుల ఇంటి తలుపులు తెరిచే ఉంటాయని తెలిపారు.



బిక్షపతి చిత్ర పటానికి

## ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు నివాళి



వర్ధన్నపేట ప్రతినిధి, డిసెంబర్ 17,తరంగాలు: వర్ధన్నపేట మండలం కట్రీయాల గ్రామంలోని 8 వ వార్డు సభ్యురాలు ఇటికాల శ్రీలత బావ ఇటికాల బిక్షపతి సంవత్సరికం బుధవారం జరిగింది.ఈ కార్యక్రమానికి వర్ధన్నపేట శాసన సభ్యులు కేఆర్ నాగరాజు హాజరై బిక్షపతి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు బండారి సతీష్ గౌడ్, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, మైనార్టీ రాష్ట్ర నాయకులు ఎండి చోటే, మైనార్టీ మండల అధ్యక్షుడు ఎండి అక్బర్,మహిళా మండల నాయకురాలు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు తీగల సునీత గౌడ్, ఇందిరమ్మ కమిటీ నెంబర్ తాటికాయాల కుమార స్వామి, రెండోవ వార్డు సభ్యులు ఎండి రషీద్ , నాల్గవ వార్డు సభ్యులు చేవ్వల్ల సమత,ఐదవ వార్డు సభ్యులు కొంద్రతి సునీత, ఏడోవ వార్డు సభ్యులు ఎలికట్టే చిన్న రాజు, పదోవ వార్డు సభ్యులు సుల్తాన్ మాధవి,చెంగల రవి, బైరీ రాజు,బుర్ర రాజు, కొంద్రతి సంతోష్,ఇటికాల రాజు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ఆర్బీఐ గవర్నర్

**బోర్డు సమావేశం సందర్భంగా భేటీ**
**విద్యుత్ రంగ సంస్కరణలపై వివరణ**

హైదరాబాద్, డిసెంబర్ 18 (డిజైనర్ టెక్ గురు ప్రతినిధి):
రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ సంజయ్ మల్హోత్రా హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఆర్బీఐ బోర్డు సమావేశంలో పాల్గొనేందుకు నగరానికి వచ్చిన గవర్నర్, జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో ఈ భేటీ నిర్వహించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, పాలనా విధానాలు, అభివృద్ధి దిశపై ఇరువురి మధ్య విస్తృతంగా చర్చ జరిగినట్లు అధికార వర్గాలు తెలిపాయి. తెలంగాణలో అమలవుతున్న సంస్కరణలపై ఆర్బీఐ గవర్నర్ ఆసక్తిగా తెలుసుకున్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం పలు విభాగాల్లో అమలు చేస్తున్న సంస్కరణలను ముఖ్యమంత్రి వివరించారు. ముఖ్యంగా విద్యుత్ రంగంలో చేపట్టిన సంస్కరణలు, మూడో డిస్కం ఏర్పాటు లక్ష్యం, విద్యుత్ సరఫరా వ్యవస్థను మరింత బలోపేతం చేసే చర్యలను ప్రస్తావించారు. అలాగే రాష్ట్రంలో సోలార్ విద్యుత్ వినియోగాన్ని పెంచే దిశగా తీసుకుంటున్న చర్యలు, పునరుత్పాదక శక్తి విధానాలపై స్పష్టమైన అవగాహన కల్పించారు. ఈ చర్యలు రాష్ట్ర ఆర్థిక స్థిరత్వానికి తోడ్పడతాయని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.

రాష్ట్ర ఆర్థిక విధానాలపై ప్రశంసలు

రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక విధానాలను ఆర్బీఐ గవర్నర్ ప్రశంసించారు. సంస్కరణలు, ఆర్థిక క్రమశిక్షణ విషయంలో తెలంగాణ ముందంజలో ఉందని ఆయన వ్యాఖ్యానించినట్లు సమాచారం. అభివృద్ధి లక్ష్యాలను మరింత స్పష్టంగా అమలు చేస్తూ ముందుకు సాగాలని సూచించారు. పెట్టుబడులకు అనుకూల వాతావరణం పెరుగుతున్న అంశం కూడా ఈ చర్చల్లో ప్రాధాన్యం పొందింది. తెలంగాణలో అనియంత్రిత డిపాజిట్ పథకాలను నియంత్రించేందుకు



%దీఖణూ% యాక్ట్‌ను నోటిఫై చేయాలని ఆర్బీఐ గవర్నర్ ఈ సందర్భంగా ముఖ్యమంత్రిని కోరారు. అలాగే యూనిఫైడ్ లెండింగ్ ఇంటర్‌ఫేస్ విషయంలో ఆర్బీఐ తీసుకుంటున్న చర్యలు, ప్రభుత్వ, ప్రైవేటు డిపాజిట్ల క్లెయిమ్ క్యాంపెయినింగ్ వంటి అంశాలను వివరించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ దేశ చరిత్రలోనే అతిపెద్ద స్కామ్: వైఎస్ జగన్

**- పీపీపీ విధానానికి వ్యతిరేకంగా గవర్నర్‌కు కోటి సంతకాలు**
**- పేదల వైద్య విద్యను దూరం చేసే కుట్రగా ఆరోపణ**
**- ప్రజా ఉద్యమంగా మారిన పోరాటం కొనసాగుతుందని స్పష్టం**



అమరావతి, ,డిసెంబర్ 18 (తరంగాలు ప్రతినిధి):రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయడం దేశ చరిత్రలోనే అతిపెద్ద స్కామ్ అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో పబ్లిక్%–%ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ విధానాన్ని వ్యతిరేకిస్తూ సేకరించిన కోటి సంతకాల ప్రతులను గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు సమర్పించినట్లు ఆయన తెలిపారు. గవర్నర్‌ను కలిసిన అనంతరం మీడియాతో మాట్లాడిన వైఎస్ జగన్, చంద్రబాబు ప్రభుత్వ విధానాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేస్తూ, రైతులను మోసం చేస్తూ, ఇప్పుడు పేదల వైద్య విద్యను కూడా దూరం చేయాలన్న ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. ఒక్కో మెడికల్ కాలేజీకి ఏటా రూ.120 కోట్ల మేర జీతాలను ప్రభుత్వమే చెల్లిస్తూ, నిర్వహణను మాత్రం ప్రైవేటు చేతుల్లో పెట్టడం భారీ కుంభకోణమని గవర్నర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఈ ప్రైవేటీకరణ విధానం వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులకు వైద్య విద్య అందని ద్రాక్షగా మారుతుందని వైఎస్ జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల ఉద్దేశమే సామాన్యులకు నాణ్యమైన వైద్య విద్య అందించడమని, అలాంటి వ్యవస్థను నిర్వీర్యం చేయడం ప్రజా వ్యతిరేక చర్యగా అభివర్ణించారు. ఇదే సందర్భంలో తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ ముఖ్య నేతలతో సమావేశమైన వైఎస్ జగన్, కేవలం రెండు నెలల్లో కోటి నాలుగు లక్షలకు పైగా సంతకాలు సేకరించడం చారిత్రాత్మకమని పేర్కొన్నారు. ఇది పూర్తిగా ప్రజల నుంచి పుట్టిన ఉద్యమమని, పార్టీ శ్రేణుల కృషితో ప్రజా ఉద్యమంగా మారిందని అభినందించారు. సుమారు 40 మంది పార్టీ నాయకులతో కలిసి గవర్నర్‌ను కలిసినట్లు తెలిపారు. పేదల హక్కులను కాపాడే వరకు ఈ పోరాటం ఆగదని వైఎస్సార్‌సీపీ స్పష్టం చేసింది

# భారత ఆర్టిలరీ శక్తిని చాటిన విన్యాసం

**- ఎత్తైన పర్వత ప్రాంతంలో గజరాజ్ కార్ప్స్ ఆర్టిలరీ శిక్షణ విన్యాసాలు**
**- 14,200 అడుగుల ఎత్తులో గమ్రాలా ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్‌లో కాల్పులు**
**- డ్రోన్లు, ఆర్‌పీఏలతో యుద్ధ సిద్ధత నిరూపణ**



న్యూఢిల్లీ,,డిసెంబర్ 18 (తరంగాలు ప్రతినిధి)
భారత సైన్యానికి చెందిన గజరాజ్ కార్ప్స్ గన్నర్లు వార్షిక శిక్షణా వ్యాయామంలో భాగంగా అత్యంత ఎత్తైన పర్వత ప్రాంతంలో ఆర్టిలరీ ఫైరింగ్ నిర్వహించారు. గమ్రాలా ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్‌లో సముద్ర మట్టానికి 14,200 అడుగుల ఎత్తులో జరిగిన ఈ విన్యాసాలు భారత ఆర్టిలరీ దళాల యుద్ధ సిద్ధతను స్పష్టంగా నిరూపించాయి. పగలు, రాత్రి రెండింట్లోనూ నిర్వహించిన ఈ శిక్షణా వ్యాయామంలో సైనికులు అత్యంత ఖచ్చితత్వంతో కాల్పులు జరిపారు. కఠిన వాతావరణ పరిస్థితులు, క్లిష్టమైన భౌగోళిక పరిస్థితుల మధ్య కూడా గన్నర్లు అప్రమత్తత, ఆపరేషనల్ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఇది వారి శిక్షణా ప్రమాణాలకు నిదర్శనంగా నిలిచింది. ఈ వ్యాయామంలో డ్రోన్లు, రిమోట్ పైలటెడ్ ఎయిర్‌క్రాఫ్ట్‌లు (ఆర్‌పీఏలు), నూతన తరం ఆయుధాలు, ఆధునిక పరికరాలను సమన్వయంతో వినియోగించారు. సాంకేతికతతో సంప్రదాయ ఆర్టిలరీ శక్తిని కలిపి వినియోగించే సామర్థ్యాన్ని ఈ విన్యాసాలు ప్రతిబింబించాయని సైనిక వర్గాలు వెల్లడించాయి. ఈ శిక్షణా విన్యాసాల ద్వారా భారత ఆర్టిలరీ దళాల ఖచ్చితత్వం, ఆధిపత్యం, యుద్ధ సామర్థ్యం మరోసారి దేశానికి స్పష్టంగా కనబడిందని అధికారులు తెలిపారు. ఏ పరిస్థితుల్లోనైనా దేశ భద్రతను కాపాడేందుకు భారత సైన్యం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని ఈ వ్యాయామాలు చాటిచెప్పాయి

# కాంగ్రెస్ విజయాలు ప్రజల విశ్వాసానికి నిదర్శనం: మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**- భద్రాద్రి కొత్తగూడెంలో నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు ఘన సత్కారం**
**- 400 మందికి పైగా సర్పంచులు, వందలాది వార్డు సభ్యులకు అభినందనలు**
**- కాంగ్రెస్ కార్యకర్తల కృషితోనే 70 శాతానికి పైగా విజయాలు సాధ్యం**

భద్రాద్రి కొత్తగూడెం,డిసెంబర్ 18 (తరంగాలు ప్రతినిధి): :స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించి నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులకు భద్రాద్రి కొత్తగూడెం నియోజకవర్గం చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొని ప్రజాప్రతినిధులను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అశ్వారావుపేట, భద్రాచలం, ఇల్లందు, పినపాక, కొత్తగూడెం నియోజకవర్గాల పరిధిలోని గ్రామాల్లో గెలుపొందిన సుమారు 400 మందికి పైగా సర్పంచులు, వందలాది మంది వార్డు సభ్యులకు ఘనంగా సన్మానం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయాలు ప్రజల ఆశీర్వాదానికి, ఇందిరమ్మ పాలనపై ఉన్న నమ్మకానికి స్పష్టమైన నిదర్శనమని మంత్రి పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 70 శాతానికి పైగా గ్రామ పంచాయతీల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయడంలో పార్టీ కార్యకర్తల అంకితభావం, కష్టపాటు కీలక పాత్ర పోషించిందని



పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లోనూ ఇదే విజయాలను పునరావృతం చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఓడిపోయిన అభ్యర్థులు ఎవరూ నిరాశ చెందాల్సిన అవసరం లేదని, ప్రతి కార్యకర్తకు తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట ప్రసన్న, ఎమ్మెల్యేలు డాక్టర్ తెల్లం వెంకట్రావు, పాయం వెంకటేశ్వర్లు, కోరం కనకయ్య, ఆదినారాయణ, సీనియర్ నేత రాంరెడ్డి గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు

# ఓమన్ ఆర్డర్ (ఫస్ట్ క్లాస్) పురస్కారం అందుకున్న ప్రధాని మోదీ



**- సుల్తాన్ హైతమ్ బిన్ తారిక్‌కు కృతజ్ఞతలు తెలిపిన ప్రధాని**
**- భారత్ ఓమన్ మధ్య స్నేహం, విశ్వాసానికి ప్రతీకగా గౌరవం**
**- భారత ప్రజలు, పూర్వీకులకు అంకితం**

మస్కట్, ,డిసెంబర్ 18 (తరంగాలు ప్రతినిధి)
ప్రధాని నరేంద్ర మోదీకి ఓమన్ ప్రభుత్వం అత్యున్నత గౌరవాల్లో ఒకటైన 'ఆర్డర్ ఆఫ్ ఓమన్ (ఫస్ట్ క్లాస్)' పురస్కారాన్ని ప్రదానం చేసింది. ఈ సందర్భంగా ఓమన్ సుల్తాన్ హైతమ్ బిన్ తారిక్‌కు, ఓమన్ ప్రభుత్వం మరియు ప్రజలకు ప్రధాని మోదీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ గౌరవం భారత్%–%ఓమన్ ప్రజల మధ్య ఉన్న స్నేహం, విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. శతాబ్దాలుగా భారత్, ఓమన్ మధ్య గాఢమైన సంబంధాలు కొనసాగుతున్నాయని ప్రధాని మోదీ గుర్తు చేశారు. సముద్ర మార్గాల ద్వారా వాణిజ్యం, సాంస్కృతిక పరస్పర మార్పిడితో రెండు దేశాల ప్రజలు ఒకరితో ఒకరు బలమైన అనుబంధాన్ని ఏర్పరచుకున్నారని అన్నారు. అరేబియన్ సముద్రం ఇరు దేశాల మధ్య దృఢమైన వారధిగా మారిందని ఆయన వ్యాఖ్యానించారు.

ఈ గౌరవాన్ని భారత ప్రజలకు అంకితం చేస్తున్నానని ప్రధాని మోదీ ప్రకటించారు. అలాగే మండ్వీ నుంచి మస్కట్ వరకు ప్రయాణించి, భారత్%–%ఓమన్ సంబంధాలకు పునాదులు వేసిన పూర్వీకులకు కూడా ఈ పురస్కారాన్ని అంకితం చేస్తున్నానని చెప్పారు. తరతరాలుగా సముద్రయానం చేస్తూ ఇరు దేశాల అభివృద్ధికి దోహదపడ్డ నావికులకు కూడా ఈ గౌరవం చెందుతుందని పేర్కొన్నారు. భారత్ ఓమన్ మధ్య స్నేహబంధం భవిష్యత్తులో మరింత బలపడుతుందని, వాణిజ్యం, సంస్కృతి, ప్రజల మధ్య సంబంధాలు కొత్త దశకు చేరుకుంటాయని ప్రధాని మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ పురస్కారం రెండు దేశాల మధ్య శాశ్వత స్నేహానికి మరో గుర్తుగా నిలుస్తుందని ఆయన తెలిపారు.

# డాక్టర్లు ఇక్కడ.. మందులు అక్కడ!

హైదరాబాద్, ,డిసెంబర్ 18 (తరంగాలు ప్రతినిధి)
ఈఎస్ఐ అధికారుల అనాలోచిత నిర్ణయంతో లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారు. డాక్టర్లు ఉండేది ఒకచోట అయితే.. వారు రాసిచ్చిన మందులు తీసుకోవాలంటే 20 కి.మీ.లు ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడింది. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 20 లక్షల మంది ఈఎస్ఐ లబ్ధిదారులకు, వారి కుటుంబ సభ్యులతో కలిపిచూస్తే.. సుమారు కోటి మందికి వైద్య సేవలు అందించే వైద్య సంసఅలాంటి ఈఎస్ఐలో అధికారులు ఆలోచించకుండానే నిర్ణయాలు తీసుకుంటున్నారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. హైదరాబాద్ ఎర్రగడ్డలో ఈఎస్ఐసీ ఆస్పత్రిని ఏర్పాటు చేయగా.. వైద్యులు ఎక్కడ చికిత్స అందిస్తారో అక్కడే ఉండాల్సిన మందుల స్టోర్‌ను నాచారంలో ఏర్పాటు చేశారు. దీనితో రోగులు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారురమేష్ (పేరు మార్చాము) .. సిర్పూర్ కాగజ్‌నగర్ ఈఎస్ఐ పరిధిలో ఒక కర్మాగారంలో పనిచేసే కార్మికుడు. ఆయన అనారోగ్యానికి గురైతే చూయించుకోవ డానికి దగ్గరలోని ఈఎస్ఐ డిస్పెన్సరీకి వెళ్లాడు. అక్కడ ప్రాథమికంగా పరీక్షించిన వైద్యులు.. సూపర్ స్పెషాలిటీ వైద్యుల వద్దకు వెళ్లాలని హైదరాబాద్ ఎర్రగడ్డలోని ఈఎస్ఐసీ అసుపత్రికి రిఫర్ చేశారు. రమేష్ ఎర్రగడ్డలోని ఈఎస్ఐసీ ఆసుపత్రికి వెళ్లాడు. అక్కడి సూపర్ స్పెషాలిటీ వైద్యులు కావాల్సిన పరీక్షలు నిర్వహించి.. కిడ్నీ సంబంధమైన వ్యాధితో బాధప దుతున్నాడని గుర్తించాంవెంటనే చికిత్స అందించారు. కొద్ది రోజులపాటు నుంచి 20 కి.మీ దూరం ప్రయాణిస్తేగానీ రోగు లు నాచారం ఈఎస్ఐ ఆసుపత్రికి వెళ్లాల్సి వస్తోంది. అంటే చికిత్స ఒక దగ్గర అందిస్తే.. రోగులు వాడాల్సిన అత్యవసర మందులు మరోచోట.. అదికూడా 15 నుంచి 20 కి.మీ దూ రంలో స్టోర్ ఏర్పాటుచేసి అందిస్తున్నారంటే ఈఎస్ఐలో రోగుల పట్ల నెలకొన్న తీవ్ర నిర్లిప్తత మనకు ఎర్రగడ్డలోని ఈఎస్ఐసీలోనే సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఈఎస్ఐ లబ్ధిదారులు ఎవరైనా.. సీకే డీ (కిడ్నీ సంబంధించిన), క్యాన్సర్, కార్డియాలజీ లాంటి అతి ముఖ్యమైన వైద్య సేవల కోసం ఎర్రగడ్డలోని ఆసుపత్రికి రావాల్సిందే.

## 'ఆపరేషన్ సిందూర్' దెబ్బకు మురిద్
# ఎయిర్‌బేస్‌లో పునర్నిర్మాణాలు

**- కమాండ్ అండ్ కంట్రోల్ -భవనాన్ని పూర్తిగా కప్పేసిన పాకిస్థాన్**
**- శాటిలైట్ చిత్రాలతో వెలుగులోకి వచ్చిన నష్టం తీవ్రత**

న్యూఢిల్లీ,డిసెంబర్ 18 (తరంగాలు ప్రతినిధి)
'ఆపరేషన్ సిందూర్'లో భాగంగా భారత వాయుసేన జరిపిన దాడుల ప్రభావం పాకిస్థాన్‌లోని కీలక సైనిక స్థావరాలపై ఇప్పటికీ కనిపిస్తోంది. పాకిస్థాన్‌లోని మురిద్ ఎయిర్‌బేస్‌లో భారీ పునర్నిర్మాణ పనులు కొనసాగుతున్నట్లు హై–రిజల్యూషన్ శాటిలైట్ చిత్రాల ద్వారా వెల్లడైంది. కమాండ్ అండ్ కంట్రోల్ భవనంపై జరిగిన దాడిలో తీవ్ర నష్టం వాటిల్లిన ప్రాంతాన్ని కప్పిపుచ్చేందుకు మొత్తం భవనాన్నే భారీ ఎర్ర టార్పాలిన్‌తో కప్పినట్లు ఈ చిత్రాల్లో స్పష్టంగా కనిపిస్తోంది. డిసెంబర్ 16న తీసిన శాటిలైట్ చిత్రాల ప్రకారం, పాకిస్థాన్ అన్‌మ్యాన్డ్ ఏరియల్ వెహికల్స్‌ను ఆపరేట్ చేసే కాంప్లెక్స్‌కు సమీపంలో ఉన్న ఈ భవనాన్ని పూర్తిగా కప్పివేశారు. గతంలో జూన్ నెలలో తీసిన చిత్రాల్లో కేవలం దెబ్బతిన్న భాగాన్ని మాత్రమే చిన్న గ్రీన్ టార్పాలిన్‌తో కప్పినట్టు ఉండగా, ఇప్పుడు మొత్తం భవనానికే టార్పాలిన్ ఏర్పాటు చేయడం గమనార్హం. సైనిక స్థావరాల్లో నష్టాన్ని శాటిలైట్ నిఘా నుంచి దాచేందుకు ఇలాంటి చర్యలు చేపడతారని నిపుణులు చెబుతున్నారు. ఈ ఏడాది మే 10వ తేదీ తెల్లవారుజామున భారత వాయుసేన జరిపిన దాడుల్లో ఈ కమాండ్ భవనం పైకప్పు పూర్తిగా కూలిపోయిందని అంచనా. భవనం అంతర్గత నిర్మాణానికి, అక్కడ ఉన్న కీలక వ్యవస్థలకు కూడా తీవ్ర నష్టం వాటిల్లి ఉండొచ్చని సైనిక విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ దాడుల్లో పైకప్పును చీల్చుకుని లోపలికి ప్రవేశించి పేలే అత్యాధునిక క్షిపణులు ఉపయోగించారని సమాచారం. శాటిలైట్ చిత్రాల



నిపుణుడు డేమియన్ సైమన్ మాట్లాడుతూ, మొదట నష్టాన్ని అంచనా వేయడానికి చిన్న టార్పాలిన్ వాడి, ఇప్పుడు మొత్తం భవనాన్ని కప్పేయడం చూస్తుంటే అంతర్గత నష్టం ఊహించిన దానికంటే ఎక్కువగా జరిగి ఉండవచ్చని పేర్కొన్నారు. మురిద్ ఎయిర్‌బేస్‌తో పాటు ముషాఫ్, రహీమ్ యార్ ఖాన్ వంటి ఇతర ఎయిర్‌బేస్‌లలో దెబ్బతిన్న రన్‌వేలకు కూడా పాకిస్థాన్ మరమ్మతులు పూర్తి చేసినట్లు సమాచారం

# ఉత్తరప్రదేశ్‌లో దట్టమైన పొగమంచు: ఐఎండీ రెడ్ వార్నింగ్

**- పలు రాష్ట్రాల్లో కొనసాగనున్న పొగమంచు పరిస్థితులు**
**- పశ్చిమ మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్‌లో చలి తీవ్రత**
**- జమ్మూ%-%కాశ్మీర్, లద్దాఖ్‌లో వర్షం, హిమపాతం అవకాశం**



న్యూఢిల్లీ, డిసెంబర్ 18 (తరంగాలు ప్రతినిధి)
ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో దట్టమైన నుంచి అతి దట్టమైన పొగమంచు కారణంగా భారత వాతావరణ శాఖ (ఐఎండీ) రెడ్ వార్నింగ్ జారీ చేసింది. ఈ పరిస్థితులు ఈ రోజు తీవ్రంగా ఉండనున్నాయని ఐఎండీ హెచ్చరించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రహదారి, రైలు, విమాన ప్రయాణాల్లో జాగ్రత్తలు పాటించాలని సూచించింది. అదే విధంగా హిమాచల్ ప్రదేశ్, బీహార్, జార?ండ్, ఒడిశా రాష్ట్రాల్లో శనివారం వరకు తెల్లవారుజామున పొగమంచు పరిస్థితులు కొనసాగనున్నాయని ఐఎండీ తెలిపింది. పంజాబ్, హర్యానా, చండీగఢ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో వచ్చే 2 నుంచి 3 రోజులు ఇదే పరిస్థితి కొనసాగే అవకాశం ఉందని పేర్కొంది. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం పశ్చిమ మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్ ప్రాంతాల్లో రేపటివరకు చలిగాలి తీవ్రత (కోల్డ్ వేవ్) కొనసాగే అవకాశం ఉంది. చలి ప్రభావంతో ప్రజలు మరింత జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. ఇక జమ్మూ%–%కాశ్మీర్, లద్దాఖ్ ప్రాంతాల్లో ఈ నెల 23వ తేదీ వరకు తేలికపాటి వర్షం, మంచు కురిసే అవకాశం ఉందని ఐఎండీ వెల్లడించింది. మరోవైపు గుజరాత్‌లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు వచ్చే రెండు రోజుల్లో 2 నుంచి 3 డిగ్రీల సెల్సియస్ వరకు పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. పొగమంచు, చలి ప్రభావంతో వాహనదారులు, రైతులు, సాధారణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

# తల్లి బిడ్డల ఆరోగ్యానికి అండగా అమ్మ ఒడి 102 సేవలు

-జనగామ జిల్లా వ్యాప్తంగా 102 నిరంతర సేవలు..

-పరీక్షల అనంతరం సురక్షితంగా ఇంటి వద్దకు -కాన్పు అనంతరం తల్లిని బిడ్డను క్షేమంగా ఇంటికి చేర్చడం






**జఫర్గడ్ ప్రతినిధి,డిసెంబర్17 (తరంగాలు):** తల్లి బిడ్డ ఆరోగ్య సంరక్షణలో తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న 102 అమ్మబడి సేవలు జనగామ జిల్లాలో ఆదర్శంగా నిలుస్తున్నాయి. గర్భం దాల్చిన తొలి నెల నుంచే ప్రసవం పూర్తయ్యే వరకు ప్రతి దశలో మహిళలకు వైద్య సేవలు అందించడంలో 102 అమ్మఒడి వాహనాలు కీలకపాత్ర పోషిస్తున్నాయి అని సామాజిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సునీత, శ్రవ్య ఒక ప్రకటనలో తెలిపారు. 24 గంటలు అందుబాటులో ఉండి ఏ ఒక్క గర్భిణీ కూడా ఇబ్బంది పడకుండా వైద్య సేవలను అందిస్తున్నాయి.. ప్రతి నెల అనుసంధానంగా నేటల్ చెక్ అప్ లు చేయించుకోవడానికి మాత శిశు ఆరోగ్య కేంద్రాలు,జిల్లా హాస్పిటల్, పిఎస్సీలు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, సబ్ సెంటర్లకు, గర్భిణీలకు చేర్చే బాధ్యతను అమ్మ ఒడి వాహనాలు సమర్థవంతంగా నిర్వహిస్తున్నాయి. వైద్య పరీక్షలు సకాలంలో జరగడం వల్ల రక్తహీనత రక్తపోటు శిశువు కదలికలు వంటి కీలక అంశాలను ముందుగానే గుర్తించి తక్షణ చికిత్స అం దేలా చేస్తోంది.ప్రతి గర్భిణీ 102 అమ్మఒడి సేవలను విని యోగించుకోవడం వలన సురక్షితమైన గర్భధారణ సురక్షిత ప్రస వం ఆరోగ్యమైన శిశువు వంటి లక్ష్యాలు సాధ్యమవుతున్నాయి. అత్యవసరమైన సమయంలో ఈ వాహనాలు నిమిషాల్లో స్పందిం చడం వల్ల ప్రజల్లో మరింత నమ్మకాన్ని కలిగిస్తున్నాయి. జనగామ జిల్లా ఆరోగ్యశాఖ అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ ప్రతి గర్భిణీ స్త్రీ 102 అమ్మఒడి సేవలను తప్పనిసరిగా వినియోగించుకొని సురక్షిత ప్రసవానికి ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను ఉపయోగించుకోవాలి . ప్రభుత్వ ఆసుపత్రులలో గర్భిణీ స్త్రీలకు అత్యుత్తమ వైద్య సేవల్ని ప్రభుత్వం అందిస్తోంది. అందుకే ఎక్కువ ప్రసావాలు ప్రభుత్వ ఆసుపత్రులలో జరగాలని మేము నిరంతరం వాహన కల్పిస్తున్నాం . ప్రతి గర్భిణీ తీసుకొని ముందస్తు ఫాలో అప్ చేసి 102 సేవలు అందేలా కృషి చేస్తున్నాం. దీంతో మాత శిశు మరణాల రేటు గణనీయంగా తగ్గింది అని తెలిపారు

## తాత్కాలిక అండర్ బ్రిడ్జిని కొనసాగించాలి

సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ

జిల్లా నాయకులు శివారపు శ్రీధర్



**కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి,డిసెంబర్.17,తరంగాలు**:కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో అంబేద్కర్ సెంటర్, తెలంగాణ అమర వీరుల స్తూపం కూడలి ఇరువైపులా పట్టణాన్ని కలుపుతూ తాత్కాలిక అండర్ బ్రిడ్జి ఉండేదితెలంగాణ అమరవీరుల స్తూపం కూడలిలో ఉన్న మోరిపున ర్నిర్మాణం కారణంగా తాత్కాలిక అండర్ బ్రిడ్జిలో మట్టి పోసినందున ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయి. కాబట్టి నూతన అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులు మొదలై కొత్త అండర్ బ్రిడ్జి నిర్మాణం అయ్యేవరకు అయినా పాత అండర్ బ్రిడ్జిని వాడకంలోకి తీసుకురావాలని సంబంధిత అధికారులు ఈ విషయంపై చర్యలు తీసుకొని ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా చూడాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు శివారపు శ్రీధర్ డిమాండ్ చేశారు.

## శ్రీ ధర్మశాస్త్ర దేవాలయానికి మైక్ సెట్ కోసం విరాళం అందజేత



కేసముద్రం,మహబూబాబాద్,ప్రతినిధి,డిసెంబర్.17,తరంగాలు:శ్రీధర్మశాస్త్ర దేవాలయం కేసముద్రం వారికి బుధవారం నూతన మైక్ సెట్ కొరకు రూ. 40,118 లు విరాళం అందజేసారు కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంటా సంజీవరెడ్డి పద్మావతి దంపతుల కుమార్తె వంగల గీత అజయ్ రెడ్డి యూఎస్ఏ లు ఆలయ కమిటీ చైర్మన్ ఓలం చంద్రశేఖర్,ప్రధాన కార్యదర్శి పోలేపల్లి యాకూబ్ రెడ్డి, ఉపాధ్యక్షులు పెరుమాండ్ల ఎల్లా గౌడ్ లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గంటా సంజీవరెడ్డి తోపాటు కేసముద్రం మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు,కూరెల్లి సతీష్, రోడ్డు రవాణా అథారిటీ సభ్యులు రావుల మురళి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిదురాల వసంతరావు, సీనియర్ గురుస్వాములు వేముల వెంకటేశ్వర రెడ్డి,కీర్తి సుధాకర్ వివిధగ్రామాల గురుస్వాములు అయ్యప్పలు పాల్గొన్నారు.

## కెనరా బ్యాంకులో దోపిడీకి యత్నం

అనకాపల్లి రూరల్ (విశాఖ జిల్లా) : పట్టపగలే తుపాకులతో హల్‌చల్ చేస్తూ కొందరు దుండగులు బ్యాకులో దోపిడీకి యత్నించిన ఘటన గురువారం విశాఖ జిల్లాలో చోటుచేసుకుంది. అనకాపల్లి పట్టణం రింగ్ రోడ్డు పరిధిలో ఉన్న కెనరా బ్యాంకులో మూడు నిమిషాల పాటు దుండగులు హల్‌చల్ చేశారు. సినిమాటిక్ సన్నివేశాలను తలపించేలా గురువారం మధ్యాహ్నం సుమారు 2.30 గంటల సమయంలో చోటుచేసుకున్న ఈ ఘటన సంచలనంగా మారింది. రెండు బైకులపై వచ్చిన మొత్తం ఏడుగురు దుండగుల్లో ఐదుగురు బ్యాంకులోకి చొరబడి హ్యాండ్స్ అప్ చేసి కూర్చుండిపోయారు. తర్వాత బ్యాంకు మేనేజర్ సౌజన్యను దుండగులు బెదిరించి డబ్బులు డిమాండ్ చేశారు. ఆమె పరిస్థితిని వేగంగా అర్థం చేసుకొని, చాకచక్యంగా వ్యవహరించి అలారం మోగించారు. పోలీస్ సైరన్ అనుకొని దుండగులు పరారయ్యారు. దుండగులు ఎలాంటి మాస్కులూ లేకుండానే బ్యాంక్‌లోకి వచ్చినట్లు సిసి కెమెరా ఫుటేజీల్లో స్పష్టంగా కనిపిస్తోంది. దీంతో వారి గుర్తింపు కోసం పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నారు. సంఘటన సమాచారం అందుకున్న వెంటనే జిల్లా అదనపు ఎస్పి మోహన్‌రావు బ్యాంక్‌ను సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. సిబ్బందిని వివరాలడిగి తెలుసుకున్నారు. వివరాలు సేకరించిన తరువాత బ్యాంకులో ఉన్న ఖాతాదారులను బయటకు పంపించారు

## కూసుమంచి ప్రజాప్రతినిధులకు మంత్రి అభినందనలు..



**పాలేరు ఆర్సీ,17 డిసెంబర్ ( తరంగాలు) :** పాలేరు నియోజకవర్గ పర్యటనలో భాగంగా కూసుమంచి మంత్రి క్యాంపు కార్యాలయానికి వచ్చిన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలలో కూసుమంచి గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డుసభ్యులుగా కాంగ్రెస్ పార్టీనుంచి పోటీ చేసి గెలిచిన అభ్యర్థులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గా ఎన్నికైన కొండ క్రిష్ణవేణి, ఉపసర్పంచ్ చెన్ను వెంకటరమణ, వార్డు సభ్యులు కొక్కిరేణి రామనాథం ఒకటవ వార్డు, రావుల ఉమ మూడవ వార్డు, బోడపట్ల శ్రీవిద్య నాలుగవ వార్డు, అంతోటి వెంకన్న ఏడవవార్డు, మహ్మద్ రఫీ తొమ్మిదవవార్డు, బండారుపల్లి రమాదేవి పదవవార్డు నుంచి విజయం సాధించిన సభ్యులను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సుపరిపాలన అదించాలని సూచించారు. ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతిఒక్కరికీ అందేలా పాటుపడాలని కోరారు. మండలకేంద్రంలోని ప్రధాన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తరఫున సహాయసహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడానికి అహర్నిశలు పాటుపడిన నాయకులకు, కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్, కూసుమంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 17,తరంగాలు:** శాయంపేట, దామెర మండల కేంద్రాల్లోని గ్రామపంచాయతీ ఎన్నికలు జరుగుతున్న పోలింగ్ కేంద్రాలను హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ బుధవారం పరిశీలించారు.శాయంపేట మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించి పోలింగ్ సరళి, ఓటింగ్ శాతం గురించి ఎన్నికల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా దామెర మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి వివరాలను ఎన్నికల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఆయా మండలాల్లో రెండువేలకుపైగా ఓటర్లు ఉన్న పెద్ద గ్రామపంచాయతీలు ఉన్నచోట్ల నాలుగు టేబుల్స్ వేసి కౌంటింగ్ ప్రక్రియను ప్రారంభించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. మధ్యాహ్నం రెండు గంటల నుండి కౌంటింగ్ కేంద్రాలలో ప్రారంభమయ్యే కౌంటింగ్ ప్రక్రియను అధికారులు పర్యవేక్షణ చేయాలని అన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ కు సంబందించిన అంశాలపై అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. కలెక్టర్ తో పాటు డి ఆర్ డి ఓ మేన శ్రీను, పరకాల ఆర్డీఓ డాక్టర్ కన్నం నారాయణ, మండల ప్రత్యేకాధికారులు జయంతి, బాలరాజు, ఎంపీడీవోలు ఫణి చంద్ర, కల్పన, తహసిల్దార్లు ప్రవీణ్ కుమార్, జ్యోతి వరలక్ష్మి దేవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.




## ఉపాధి హామీ కూలీలను కూలికి దూరం చేసే కుట్ర చేస్తున్న కేంద్ర ప్రభుత్వం



**జఫర్గడ్ ప్రతినిధి, డిసెంబర్ 17,(తరంగాలు):** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం 2005 రద్దుచేసి, మోడీ ప్రభుత్వం 2025 పేరుతో 197 బిల్లును తేవడంతో ఉపాధి హామీ చట్టం కాస్త పథకంగా మారే ప్రమాదం ఉందని కూలీలకు పనికి దూరం చేయడం కోసమే పథకంగా రూపొందిస్తున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో కూలీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. మోడీ ప్రభుత్వం ఏర్పడి దగ్గర నుంచి ఉపాధి హామీ పనులకు అరకొర నిధులు కేటాయిస్తూ నీరుగారుస్తుందని మండిపడ్డారు. గ్రామీణ ప్రాంతాలలో వలసలను నివారించడానికి 25 లో ఏర్పడిన చట్టం బడుగు బలహీన వర్గాలకు భూమిలేని కూలీలకు ఘోరంగా ఉన్నటువంటి చట్టం రద్దు చేయడం దారుణం అన్నారు. 2005లో ఏర్పడిన బిల్లు చట్టం అయితే ఉపాధి హామీ చట్టం ద్వారా ఈ కొత్త బిల్లు ఉన్న ఉపాధిని లేకుండా చేస్తుందని మండిపడ్డారు. 60 రోజుల పని దినాలు విషయ విధించినారని, తద్వారా ఉపాధి హామీ చట్టం నిర్వీర్యం చేయడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటివరకు కేంద్రం 90 శాతం నిధులు రాష్ట్రం వాటా 10% ఉంది. ఈ పథకం ద్వారా రాష్ట్రాలు 40% కేంద్రం 60% చెల్లించే విధంగా రూపొందించడం దారుణం, రాష్ట్రాలకు నిధులు లేక ఈ పథకం నిర్వీర్యం అయిపోతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్లకు ఉపాధి పనులు కాంట్రాక్టర్లకు మార్చే కుట్ర జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. 197 రద్దు చేసే వరకు పోరాటాలు కొనసాగిస్తామని కేంద్ర హెచ్చరించారు.

## ఉద్యోగ మేళా అవకాశాలు




**కేసముద్రం,మహబూబాబాద్, ప్రతినిధి, డిసెంబర్.17,తరంగాలు:** ప్రముఖ ప్రథమ్ సంస్థ వారి ఆధ్వర్యంలో ఎస్ ఎస్ సి,ఇంటర్, ఐటిఐ,డిగ్రీ చదువుకున్న వాళ్లు లేదా ఉత్తీర్ణత కానటువంటి యువతీ యువకుల కోసం 18 నుండి 30 సంవత్సరాల అబ్యర్థుల కోసం జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుంది.కావున ఈ అవకాశాన్ని నిరుద్యోగులు వినియోగించుకోవాలన్నారు.యువతకు తామే శిక్షణ ఇచ్చి జాబులోకి చేర్చుకోవడం జరుగుతుంది.కావున విద్యార్థులు అందరూ వినియోగించుకోవాలని, దీనికి వేదికగా కేసముద్రం మండలం ప్రభుత్వ జూనియర్ కళాశాల గూడూర్ రోడ్డు అని తెలిపారు.డిసెంబర్ 20 న ఉదయం 10:00 నుండి సాయంత్రం 4:00 వరకు ఉంటుందని వివరాలకు 9063484855 ఈ సెల్ నెంబర్ ని సంప్రదించవచ్చని, అదేవిధంగా అభ్యర్థులురెజ్యూమ్ ఐడి ప్రూఫ్ తీసుకు రావాలని తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో కాంగ్రెస్ నేత దుర్మరణం..

రెండు ద్విచక్రవాహనాలు ఢీకొని

యడవల్లి రామిరెడ్డికి తీవ్రగాయాలు

ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి

తీవ్ర దిగ్భాంతి వ్యక్తం చేసిన

మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాంరెడ్డి



**పాలేరు ఆర్సీ,17 డిసెంబర్ ( తరంగాలు) :** ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పాలేరు గ్రామం ఏకగ్రీవం కావడానికి కీలకంగా కృషి చేసిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యడవల్లి రామిరెడ్డి (55) ఇక లేరు. కూసుమంచి మండలం పాలేరు గ్రామానికి చెందిన ఆయన బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. నాయకన్‌గూడెం సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో తీవ్ర గాయాలపాలైన రామిరెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ విషాద వార్తతో పాలేరు గ్రామం శోకసంద్రంలో మునిగిపోయింది.

**మంత్రి పొంగులేటి, ఎంపీ దిగ్భాంతి..**

రామిరెడ్డి మృతి పట్ల స్థానిక ఎమ్మెల్యే, తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎంపీ రఘురాంరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు వారు వేరువేరు ప్రకటన విడుదల చేస్తూ.. “నేను ఒక మంచి నాయకుడిని మాత్రమే కాదు%ౌ%నాకు ఎంతో ఆత్మీయుడిని కోల్పోయాను. కాంగ్రెస్ పార్టీకి, వ్యక్తిగతంగా నాకు కూడా ఈ మరణం తీరని విషాదాన్ని మిగిల్చింది” అని ఆవేదన వ్యక్తం చేశారు.

**పార్టీ కోసం అహర్నిశలు కృషి..**

కూసుమంచి మండలంలో రామిరెడ్డి కాంగ్రెస్ పార్టీకి వెన్నెముకలా పనిచేశారని మంత్రి గుర్తు చేశారు. ముఖ్యంగా ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పాలేరు గ్రామం ఏకగ్రీవం కావడానికి ఆయన కృషి చేశారని, అలాగే పలు గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థుల విజయానికి తన వంతు పాత్ర పోషించారని తెలిపారు. రామిరెడ్డి మృతితో పాలేరు గ్రామం ఒక నిబద్ధత గల నాయకుడిని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని మంత్రి పొంగులేటి ఆకాంక్షించారు.

## గుజరాత్ నుంచి వచ్చి స్వగ్రామంలో తొలిసారిఓటు హక్కును వినియోగించుకున్న యువకుడు



**చెన్నారావుపేట డిసెంబర్ 17 తరంగాలు**

పాత ముగ్దుంపురం గ్రామానికి చెందిన వేములపల్లి మోహిత్ శ్రీరామ్ అనే యువకుడు.. గుజరాత్ నుంచి వచ్చి తన ఓటు హక్కును వినియోగించుకున్నాడు. గుజరాత్ రాష్ట్రం వడోదర పట్టణంలోని పారుల్ యూనివర్సిటీలో ఇంజనీరింగ్ మూడో సంవత్సరం చదువుతున్న మోహిత్ శ్రీరామ్ కు తన స్వగ్రామం పాత ముగ్దుంపురంలో ఓటు హక్కు ఉంది. ఆ ఓటు హక్కు కూడా ఇటీవలే వచ్చింది. మొదటిసారి ఓటు హక్కును ఎలాగైనా వినియోగించుకోవాలనే సంకల్పంతో... రెండు రోజుల క్రితం గుజరాత్ నుంచి బయలుదేరి స్వగ్రామానికి చేరుకున్నారు. బుధవారం జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఓటు వేసి తన సామాజిక బాధ్యతను నెరవేర్చుకున్నారు. మొదటిసారి ఓటు హక్కు వినియోగించుకోవడం సంతోషంగా ఉన్నదని మోహిత్ శ్రీరామ్ అన్నారు. తమ గ్రామంలో ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా జరిగాయని... ననుమాస కర్ణాకర్ అనే అభ్యర్థి గ్రామంలో ఉన్న సమస్యలన్నింటిని బాండ్ పేపర్ పై రాసి... బొడ్రాయి వద్ద ప్రమాణం చేసి గ్రామస్తులకు హామీ ఇచ్చి ఓట్లు అడిగిన విధానం తనకు బాగా నచ్చిందని అన్నారు.

# పంచాయతీ ఫలితాలతో కాంగ్రెస్‌లో అసహనం

**- బీఆర్ఎస్ ఐక్యతను చెదరగొట్టే ప్రయత్నాలు విఫలమవుతాయి**

**- కేసీఆర్ నాయకత్వంలోనే పార్టీ ప్రయాణం- ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందుకు తీసుకెళ్తాం**

**బీఆర్ఎస్ సీనియర్ నేత,మాజీ మంత్రి హరీష్ రావు**





**హైదరాబాద్, డిసెంబర్ 18 (తరంగాలు ప్రతినిధి):** పంచాయతీ ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వంలో అసహనం, అయోమయం స్పష్టంగా కనిపిస్తున్నాయని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ఎన్నికల ఫలితాలు రాష్ట్ర ప్రజల మనోభావాలను ప్రతిబింబించాయని, ప్రభుత్వ పనితీరుపై ప్రజల్లో పెరుగుతున్న అసంతృప్తి దీనికి కారణమని ఆయన వ్యాఖ్యానించారు. ఈ పరిస్థితిని అంగీకరించలేక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనవసర వ్యాఖ్యలు చేస్తున్నారని హరీశ్ రావు విమర్శించారు. బీఆర్ఎస్‌లో అంతర్గత విభేదాలు ఉన్నట్లు ప్రచారం చేయడం ద్వారా పార్టీని బలహీనపర్చాలని చూస్తున్నారని, ఇలాంటి ప్రయత్నాలు ఎప్పటికీ ఫలించవని స్పష్టం చేశారు. బీఆర్ఎస్‌లో నాయకత్వంపై ఎలాంటి సందేహాలు లేవని, కేసీఆర్ చుట్టూ పార్టీ పూర్తిగా ఐక్యంగా ఉందని తెలిపారు. తనకు, కేటీఆర్‌కు మధ్య భేదాలు ఉన్నాయన్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని హరీశ్ రావు తేల్చిచెప్పారు. ఉద్యమ కాలం నుంచి తెలంగాణ ప్రయోజనాల కోసం తామంతా కలిసే పోరాడుతున్నామని, రాబోయే రోజుల్లోనూ అదే సమన్వయంతో ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి, అసమర్థ పాలనతో ప్రజల విశ్వాసాన్ని కోల్పోతోందని హరీశ్ రావు ఆరోపించారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలే తమ లక్ష్యమని, బీఆర్ఎస్ విజయపథంలో ముందుకు సాగుతుందని, భవిష్యత్తులో కేసీఆర్ నాయకత్వంలోనే రాష్ట్రం మళ్లీ ముందుకు వెళ్లడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.



# నియోజక వర్గ అభివృద్ధి ప్రధాన లక్ష్యం

**రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ**
**38,39 డివిజన్ లలో రూ.2 కోట్ల 68 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు.**



**వరంగల్ ప్రతినిధి, 18 డిసెంబర్, తరంగాలు:** నియోజక వర్గ అభివృద్ధి ప్రధాన లక్ష్యం గా పని చేస్తున్నట్లు రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. గురువారం వరంగల్ (తూర్పు) నియోజక వర్గ పరిధి లో గల 38, 39 డివిజన్ లలో రూ.2 కోట్ల 68 లక్షల అంచనా వ్యయం తో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపనలు నిర్వహించారు. ఈ సందర్భం గా మంత్రి మాట్లాడుతూ38వ డివిజన్ లో సిసి రోడ్లు డ్రైన్లు లకు శంకుస్థాపన తో పాటు కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించుకోవడం నిర్వహించుకోవడం తో పాటు ఖిలా వరంగల్ ఈద్గా కు కోటి రూపాయలు మంజూరు చేసి మరమత్తులు చేపట్టి ఒక ఆకారానికి (రూపానికి) తీసుకురావడానికి తాను గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే కోరడం జరిగిందని ఈ ప్రాంతంలో నీరు శాశ్వతంగా నిలిచి ఉండడం వల్ల మొత్తం ఫ్లోరింగ్ చేపట్టి సౌకర్యవంతంగా ఉండేలా చర్యలు చేపడతామని 37 వ డివిజన్ ఎం ఎం నగర్ లో లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన నేపథ్యం లో నిర్మించుకున్న ఇల్లు ప్రారంభోత్సవానికి కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు ఆ ఇంటిని ప్రారంభించడం జరిగిందని, ఇందిరమ్మ ఇల్లు సాధారణ గృహాల మాదిరిగా చాలా చక్కగా నిర్మించారని ఇల్లు కాస్త విశాలం గా ఉండాలని భావించి ఇంటి యజమానులు కొన్ని డబ్బులు వెచ్చించి నిర్మించుకున్నారని ఇళ్లు చక్కగా నిర్మించారని,నిర్మాణం కొనసాగుతున్న ఇళ్లను కూడా సందర్శించడం జరిగిందని ఇళ్లు నిర్మాణం చేసేది ఒక్కసారే నని అట్టి ఇల్లు సౌకర్యవంతం గా ఉండేలా కట్టుకోవడం జరుగుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన పేరిట దరఖాస్తులు స్వీకరించి అర్హులైన వారికి ఇల్లు మంజూరు చేస్తామని తెలియజేయడం జరిగిందని అదే క్రమంలో వరంగల్ (తూర్పు) నియోజకవర్గానికి కేటాయించిన 3500 ఇళ్ళ లో అర్హులైన చాలామంది లబ్ధిదారులకు ఇవ్వడం జరిగిందని ఇందిరమ్మ ఇళ్ల కోసం చాలా దరఖాస్తులు వస్తున్నాయని ఎల్ 1 లో ఉన్న వారికి మంజూరు ఇస్తామని ఎల్ 2 లో ఉన్నవాళ్ళు స్థలం లేని వాళ్ళు నిరుపేదలు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇప్పటికే నిర్మించబడి ఉన్నాయని ఇళ్లను కేటాయించిన తర్వాత వాటికి మరమ్మత్తులు చేపట్టడం జరుగుతుందని ప్రజలు తమకు అందజేసే ప్రతి ఫిర్యాదును మేయర్ కలెక్టర్ కమిషనర్ లతో మాట్లాడి వారికి కావలసిన అవసరాలు కార్పొరేటర్ లతో చర్చించి వారి అవసరాలను గుర్తించి ప్రస్తుతం కోట్లాది రూపాయల నిధులను వివిధ అభివృద్ధి పనులకు మంజూరు చేయడం జరిగిందని ఇంకా అభివృద్ధి కార్యక్రమాలకు నిధులను మంజూరు చేసే ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని త్వరలో మరిన్ని శంకుస్థాపనలు చేయడానికి వస్తామని ఈ నేపథ్యంలో కొత్త సమస్యలను కూడా స్థానికులు తమ దృష్టికి తీసుకురావడం జరుగుతుందని ఎయిర్ పోర్టు సమస్య దాదాపు పరిష్కారమైందని జనవరి మొదటి/ రెండో వారంలో ముఖ్యమంత్రి నగరానికి వివిధ ప్రారంభోత్సవాలకు వస్తారని మంత్రి ఆశాభావం వ్యక్తం చేసి మాట్లాడుతూ వరంగల్ సమీకృత కలెక్టర్ కార్యాలయం నిర్మాణం పూర్తయిందని వీటితో పాటు నగరంలో పెండింగ్ లో ఉన్న సమస్యలను గుర్తించి ముఖ్యమంత్రిని ఆహ్వానించి వరంగల్ తూర్పు నియోజకవర్గంలో వారిచే అట్టి కార్యక్రమాలను ప్రారంభిస్తామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. అంతకు ముందు మధ్య కోట యాదవ వాడ ప్రాంతం లో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయి నిర్మాణం కొనసాగుతున్న వాసరం హరిత ఆహ్వానం మేరకు ఆ ఇంటిని మంత్రి పరిశీలించి నిర్మాణ తీరును పరిశీలించి లబ్ధిదారు కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర గుండు సుధారాణి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, డి ఆర్ ఓ విజయ లక్ష్మీ, కార్పొరేటర్ లు బైరబోయిన ఉమా దామోదర్ యాదవ్, భోగి సువర్ణ సురేష్, బస్వరాజు కుమార స్వామి, కావేటి కవిత, ఎస్ ఈ సత్యనారాయణ, ఏ సి పి శుభమ్ తదితరులు పాల్గొన్నారు



## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ
## మత్స్య శాఖ ద్వారా చేప పిల్లల పంపిణీ

**చేప పిల్లలను పంపిణి చేస్తున్న ఎంపీడీఓ క్రాంతి**



**కేసముద్రం,మహబూబాబాద్, ప్రతినిధి,డిసెంబర్.18,తరంగాలు:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యశాఖ ద్వారా అందించిన ఉచిత చేప పిల్లలను ఎంపీడీఓ క్రాంతి గురువారం పంపిణీ చేశారు. కేసముద్రం ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో 2025 -26 సంవత్సరమునకు గాను కేసముద్రం మండలంలోని గ్రామలు, సొసైటీ పరిధిలో గల కుంటలకు, 34 చెరువులకు గాను 12,19, 800 లక్షల చేప పిల్లలు పంపిణీ చేయడం జరిగినదనీ ఎంపీడీఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో సోసైటీ బాద్యులు లింగాల పిచ్చయ్య, పంచాయతీ కార్యదర్శులు,జిల్లా మత్స్యశాఖ ఇన్స్పెక్టర్ దామెర శ్రీనివాస్, సిబ్బంది పాల్గొనడం జరిగినది.

## ముున్నూరుకాపు
## సంక్షేమానికి కట్టుబడి ఉంటా..

**హనుమకొండ,18 డిసెంబర్, తరంగాలు: :** జిల్లా మున్నూరు కాపు సంఘం భవన నిర్మాణ పనులను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ, గత పదేళ్లుగా కేవలం శంకుస్థాపనలకే పరిమితమైన ఈ భవన నిర్మాణాన్ని తమ ప్రభుత్వ హయాంలో కార్యరూపం దాల్చేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. మొదట రూ.5 కోట్లుగా ఉన్న భవన నిర్మాణ అంచనా వ్యయాన్ని రూ.7 కోట్లకు రీఎస్టిమేట్ చేయించి, నిధులు మంజూరు చేయడంతో పాటు నిర్మాణ పనులను వేగవంతం చేశామని పేర్కొన్నారుఈ భవనం జిల్లా మున్నూరు కాపు సోదరులకు ఒక కీలక మైలురాయిగా నిలవడమే కాకుండా, భవిష్యత్ తరాలకు కూడా ఉపయోగపడేలా ఆధునిక సౌకర్యాలతో నిర్మాణం జరుగుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్నూరు కాపు కుల బాంధవులు మాట్లాడుతూ, జిల్లాల్లో మున్నూరు కాపుల సంఖ్య అధికంగా ఉన్నప్పటికీ గతంలో తమ కమ్యూనిటీకి తగిన ప్రాధాన్యం దక్కలేదని తెలిపారు. అలాంటి పరిస్థితిని మార్చి, భవన నిర్మాణానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ముందుకు తీసుకెళ్తున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కి జిల్లా మున్నూరు కాపు సంఘం తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. భవన నిర్మాణ కమిటీ కన్వీనర్‌గా ఇ.వి.శ్రీనివాసరావు నియామకఈ సందర్భంగా భవన నిర్మాణ కమిటీ కన్వీనర్గా ఇ.వి. శ్రీనివాస్ రావు ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఇ.వి. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, భవన నిర్మాణ కన్వీనర్గా తనను నియమించినందుకు కుల బాంధవులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ భవన నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయడంలో సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి కి, అలాగే వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భవన నిర్మాణాన్ని నాణ్యతతో, పారదర్శకంగా, నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంద ఐలయ్య, కటకం పెంటయ్య , గైనేని రాజన్ , కోరబోయిన సాంబయ్య, తోట వెంకన్న, దేవర కొండ విజయలక్ష్మి సురేందర్ , వేల్పుల మోహన్ రావు, పుప్పాల ప్రభాకర్, ఏనుగుల రాంప్రసాద్, కొత్త దశరథం, సాయిని రవీందర్ , పాటి శ్రీనివాస్ , మందాటి మహేందర్ , కనుకుంట్ల రవి కుమార్ , కందుల సృజన్ , పెరికారి శ్రీధర్ , పెంచాల గోపాల్ , బక్కి రాజ్కుమార్ , మాడిశెట్టి రాజకుమార్, సతీష్ , పుప్పాల రజిని కాంత్ , కొండ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పుట్టా సోమల్లు పార్థివ దేహాని కి నివాళులు అర్పించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య



**జఫర్గడ్ ప్రతినిధి, డిసెంబర్ 18, (తరంగాలు):** వర్ధన్నపేట మండలం రామారం గ్రామం లో మిత్రుడు ఉద్యమంలో నాతో కలిసి పని చేసిన కామ్రేడ్ పుట్టా రాజారావురేష్ తండ్రి మరణించినందున పుట్టా సోమల్లు పార్థివ దేహాన్ని స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. వారి తో పాటు అందుబాటులో ఉన్న ప్రజా ప్రతినిదులు , ముఖ్య నాయకులు మరియు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్,ఖమ్మంలో ఏసీబీ దాడులు

**- లంచం తీసుకుంటూ ఇద్దరు ఉద్యోగులు పట్టుబడిన ఘటన**

**- మెడికల్ రీయింబర్స్‌మెంట్, భూ మ్యుటేషన్ పేరుతో డిమాండ్**

**- ఏసీబీ వలలో ప్రభుత్వ సిబ్బంది**





**నిర్మల్/ఖమ్మం, డిసెంబర్ 18 (తరంగాలు ప్రతినిధి):** రాష్ట్రంలో అవినీతిపై ఏసీబీ అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. నిర్మల్, ఖమ్మం జిల్లాల్లో గురువారం జరిగిన రెండు వేర్వేరు ఘటనల్లో లంచం తీసుకుంటూ ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగులు ఏసీబీ అధికారులకు చిక్కారు. నిర్మల్ జిల్లా భైంసా మండలంలోని తానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న జి. భీమన్న బాధితుడి నుంచి రూ.9 వేలు లంచం తీసుకున్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. భైంసా ఎన్‌బీ నగర్‌కు చెందిన బాధితుడు మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులు, సరెండర్ లీవ్, ఎఫ్‌టీఏ బిల్లుల కోసం భీమన్నను సంప్రదించగా, అందుకు లంచం డిమాండ్ చేసినట్లు వెల్లడైంది. బాధితుడి ఫిర్యాదు మేరకు ఆదిలాబాద్ రేంజ్ ఏసీబీ అధికారులు పక్కా ప్రణాళికతో దాడి చేసి ఫోన్‌పే ద్వారా రూ.9 వేలు తీసుకుంటున్న సమయంలో భీమన్నను ఆధారాలతో సహా పట్టుకున్నారు. ఇదే తరహాలో ఖమ్మం జిల్లా కారేపల్లి తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న ఉషా శుభ కామేశ్వరి కూడా ఏసీబీ వలలో చిక్కారు. భూమి మ్యుటేషన్‌కు అవసరమైన ఫ్యామిలీ మెంబర్స్ సర్టిఫికేట్ జారీకి ఆమె రూ.10 వేలు లంచం డిమాండ్ చేసినట్లు అధికారులు తెలిపారు. బాధితులు లంచం అందజేస్తుండగా మాటు వేసిన ఏసీబీ అధికారులు ఆమెను పట్టుకున్నారు. ఈ రెండు ఘటనల్లోనూ నిందితులపై కేసులు నమోదు చేసిన ఏసీబీ అధికారులు, వారిని వరంగల్‌లోని సంబంధిత న్యాయస్థానం ఎదుట హాజరుపరిచారు. అవినీతికి పాల్పడే ఎవరినైనా వదిలిపెట్టేది లేదని, ప్రజలు లంచం అడిగే అధికారులపై నిర్భయంగా ఫిర్యాదు చేయాలని ఏసీబీ అధికారులు సూచించారు

# మూఢనమ్మకానికి బలైన మానవత్వం

**గర్భిణి మృతదేహాన్ని గ్రామంలోకి అనుమతించని గ్రామ పెద్దలు**
**ఊరి బయటే అంత్యక్రియలు॥**
**%హృదయాలను కలిచివేసిన ఘటన**



భద్రాద్రి కొత్తగూడెం, డిసెంబర్ 18 (తరంగాలు ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండలం లింగగూడెం గ్రామంలో చోటుచేసుకున్న ఘటన మానవత్వాన్ని ప్రశ్నించేలా మారింది. లలిత అనే గర్భిణి మహిళ అనారోగ్యంతో మృతి చెందగా, ఆమె మృతదేహాన్ని గ్రామంలోకి అనుమతించకుండా కొంతమంది గ్రామ పెద్దలు అడ్డుకోవడం తీవ్ర ఆవేదనకు దారితీసింది. మూఢనమ్మకాల పేరుతో గర్భిణి శవం గ్రామంలోకి వస్తే కీడు జరుగుతుందన్న నమ్మకంతో, మృతదేహాన్ని ఊరి బయటే అంత్యక్రియలు చేయాల్సి రావడం అందరినీ కలచివేసింది. లింగగూడెం గ్రామానికి చెందిన బొమ్మెర లలిత గర్భిణిగా ఉండగా తీవ్ర అనారోగ్యానికి గురైంది. కుటుంబసభ్యులు ఆమెను చికిత్స కోసం ఖమ్మం ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ డిసెంబర్ 17న ఆమె మృతి చెందింది. మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకొస్తుండగా, గ్రామంలోని కొంత మంది అడ్డుకుని శవాన్ని గ్రామంలోకి రానివ్వలేదు. లలిత శవం గ్రామంలోకి వస్తే గ్రామానికి కీడు జరుగుతుందంటూ మూఢనమ్మ కాలను ముందుకు తెచ్చిన గ్రామ పెద్దలు, కుటుంబసభ్యుల మనవి వినిపించుకోలేదు. ఉదయం నుంచి సాయంత్రం వరకు గ్రామ పెద్దలను ఒప్పించేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. చివరకు చలిలోనే, గ్రామం బయట రాత్రివేళ అంత్యక్రియలు నిర్వహించాల్సి వచ్చింది. లలితకు లింగగూడెంలో సొంత ఇల్లు ఉండగా, భర్త కూడా ఉన్నాడు. ఆమె అనారోగ్యంతో మృతి చెందితే సానుభూతి చూపాల్సిన గ్రామస్తులు, దుఃఖంలో ఉన్న కుటుంబాన్ని మరింత బాధకు గురిచేశారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గర్భిణి స్త్రీ శవాన్ని గ్రామంలోకి అనుమతించకపోవడం మూఢనమ్మకాల దారుణ రూపానికి నిదర్శనమని పలువురు విమర్శిస్తున్నారు. ఈ ఘటనపై స్థానికంగా తీవ్ర చర్చ జరుగుతోంది.

# ఉప్పరపల్లి గ్రామ ప్రజలకు ధన్యవాదాలు

**గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా**
**మీ నమ్మకాన్ని వమ్ము చేయను**
**సర్పంచ్ చిలపాక అనిత**




చెన్నారావుపేట, డిసెంబర్ 18, తరంగాలు: ఉప్పరపల్లి గ్రామ సర్పంచ్ గా నన్ను ఆశీర్వదించి గెలిపించిన ప్రజలందరికీ బీఆర్ఎస్ సర్పంచ్ చిలపాక అనిత ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తానని, మీ నమ్మకాన్ని వమ్ము చేయనని అన్నారు. గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధికి సహకరిస్తానని తెలిపారు. ఉప్పసర్పంచ్ గా మంత్యుర్తి అన్వేష్. మాట్లాడుతూ నన్ను అధిక మెజార్టీతో గెలిపించిన గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ చింతకింది వంశీ, మాజీ సర్పంచ్ పెరుమర్ల శ్రీధర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ చెరుకుపల్లి విజేందర్ రెడ్డి, చింతకింది అశోక్, అందే వెంకట్రాములు, కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాములకు నిత్యవసర సరుకులు అందజేత

వర్ధన్నపేట ప్రతినిధి, డిసెంబర్ 18,తరంగాలు : వర్ధన్నపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన అయ్యప్ప స్వాములకు కుటీర నిత్యావసర వస్తువుల కోసం గ్రామ సర్పంచ్ కౌడగాని సునీత,వర్ధన్నపేట పి.ఏ.సి.ఎస్ చైర్మన్ రాజేష్ ఖన్నా రూ.15 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.విజయం సాధించిన తరువాత మొదటి సారిగా అయ్యప్ప స్వాములకు సహాయం అందించడం సంతోషంగా ఉందని అన్నారు.కొత్తపల్లి గ్రామంలో మరిన్ని సహాయ కార్యక్రమాలు చేస్తూ గ్రామాన్ని అభివృద్ధి లో ముందుంచుతానని సర్పంచ్ సునీత ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# కేంద్ర దర్యాప్తు సంస్థలను బీజేపీ ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోంది

వరంగల్ ప్రతినిధి, డిసెంబర్ 18,తరంగాలు : రాజకీయ ప్రయోజనాల కోసమే కేంద్ర దర్యాప్తు సంస్థలను బీజేపీ ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు విమర్శించారు.నేషనల్ హెరాల్డ్ పత్రికలో పెట్టుబడుల వ్యవపరానికి సంబంధించి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను కేంద్ర ప్రభుత్వం నిరసనగా వరంగల్ జిల్లా బీజేపీ పార్టీ




కార్యాలయాన్ని వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్య క్షులు మహమ్మద్ అయుబ్ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ శ్రేణులతో కలిసి పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ముట్టడించారు. ఈ సందర్భంగా పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. పోలీస్ స్టేషన్ ముందు కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున మోడీ కేడి కేంద్ర ప్రభుత్వం వైఖరి నశించాలని పెద్ద ఎత్తున నినా దాలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లా డుతూ కేంద్ర ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండించారు.ఏఐసీసీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను ఈడి కేసుల ద్వారా బీజేపీ ప్రభుత్వం వేధిస్తోందని ఆరోపించారు. ఈ కేసుల విషయంలో ఈడి వ్యవహారశైలిపై ఢిల్లీ కోర్టు చేసిన వ్యాఖ్యలే కేంద్ర ప్రభుత్వ దురుద్దేశ్యాలకు నిదర్శనమని పేర్కొన్నారు.నేషనల్ హెరాల్డ్ కేసులో కోర్టు చేసిన వ్యాఖ్యలు ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హెూంమంత్రి



అమిత్ షాల విధానాలకు చెంపదెబ్బ లాంటివని, దేశ ప్రజలంతా ఈ వ్యవహారాన్ని గమనిస్తున్నారని నాయకులు వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు

# ప్రజలు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి సహకరించాలి

**వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు**

వరంగల్ ప్రతినిధి,18 డిసెంబర్, తరంగాలు: ప్రజలు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి సహకరించాలనివరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు అన్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పైడిపల్లి పరిధిలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వరంగల్ డాక్టర్ బి సాంబశివరావు కుష్టివ్యాధి పై అవగాహన నిర్ధారణ ఇంటింటి సర్వే( ఎల్సిడిసి )ను ప్రారంభించారు.ఈ సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఇంటింటి సర్వే ద్వారా ఎవరికైనా శరీరం పైన మచ్చలు ఉంటే గుర్తించి అలాంటి వారి పేర్ల వివరాలను సేకరించి వైద్యాధికారి ద్వారా పరీక్షలు నిర్ధారించి కుష్టి వ్యాధి గనుక ఉన్నట్లు అయితే వారికి తగిన అవగాహన కల్పించి వ్యాధి పూర్తిగా నివారించడానికి చికిత్సలు





అందించబడునని తెలిపారు. ప్రజలు స్వచ్ఛందంగా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి సహకరించి వారి శరీరం పై ఉన్న మచ్చలను చూపించినట్లయితే వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది వారి వివరాలను గోప్యంగా ఉంచి వారికి తగిన చికిత్సలు అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం గురువారం నుండి ఈనెల 31 వరకు ప్రతిరోజు ఉదయము 6:00 నుండి 9 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు.అనంతరం కుష్టి వ్యాధి అవగాహన కొరకు కరపత్రాలను విడుదల చేస్తూ ప్రజలు ఈ కరపత్రాల ద్వారా వ్యాధి లక్షణాలను తెలుసుకొని వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ మోహన్ సింగ్,స్థానిక వైద్యాధికారి డా.జునైద్ ఖాన్ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో పనిచేయాలి

**కుష్టి వ్యాధి పై అవగాహన కల్పించాలి**
**అవగాహన కార్యక్రమంలో**
**వైద్యాధికారిని డాక్టర్ సరోజ,డిప్యూటీ డెమో**
**ఈదురు అనిల్ కుమార్ వెల్లడి**

చెన్నారావుపేట, డిసెంబర్ 18,తరంగాలు: ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చెన్నారావుపేట లో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిని డాక్టర్ సరోజ అధ్యక్షతలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బందికి, ఐసిడిఎస్ సిబ్బందికి హెచ్ పివి పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శిక్షణలో వైద్యాధికారిని డాక్టర్ సరోజ మాట్లాడుతూ 14 సంవత్సరాల పైబడిన వారికి 15 సంవత్సరాలు దాటని వారికి ఆడపిల్లలకు హెచ్పివి వ్యాక్సిన్ త్వరలో ఇవ్వబడునని అట్టివారి వివరాలను సేకరించి అవగాహన కల్పించాలని కోరారు. హెచ్ పి వి వ్యాక్సిన్ తీసుకోవడం వలన గర్భముఖ ద్వార క్యాన్సర్ రాకుండా ఉంటుందన్నారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల ప్రకారము గురువారం 18 నుండి ఈ నెల 31 వరకు ఇంటింటి సర్వే ద్వారా కుష్టి వ్యాధి పై అవగాహన నిర్ధారణ వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందితో నిర్వహిస్తున్నామని ప్రజలు స్వచ్ఛందంగా వారి శరీరంపై ఎలాంటి మచ్చలు ఉన్న వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి చూపించి వైద్యాధికారి ద్వారా నిర్ధారణ జయించుకొని కుష్టివ్యాధి గనుక ఉన్నట్లయితే దానికి సంబంధించిన చికిత్సలు తీసుకొని సాధారణ జీవితము గడపవచ్చునని కోరారు. అనంతరం డిప్యూటీ డెమో ఈదురు అనిల్ కుమార్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఐసిడిఎస్ సిబ్బంది సమన్వయముతో పనిచేసే మాతా శిశు



ఆరోగ్య కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించి వారికి అందించవలసిన సేవలు సమన్వయముతో పనిచేసి అందిస్తే వారు ఆరోగ్యవంతులుగా ఉంటారని తెలిపా రు. గర్భిణీ స్త్రీల పేర్లు నమోదు వారికి అందించవలసిన సేవలు ,వ్యాక్సిన్లు సాధారణ ప్రసవాలపై అవగాహన, ముర్రుపాలపై అవగాహన ,వ్యాధి నిరోధక టీకాలపై అవగాహన ,పౌష్టిక ఆహారంపై అవగాహన కల్పించి సమతుల్య ఆహారాన్ని తీసుకునేటట్లు ప్రోత్సహించాలని కోరారు. మాత శిశు మరణాలు లేని జిల్లాగా ఉండేటట్లు కలిసి పనిచేయాలని తెలిపారు.వసంత ఆరోగ్య విద్యా బోధకురాలు మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 16 సంవత్సరాల వయసు వరకు తీసుకోవలసిన వ్యాధి నిరోధక టీకాలపై శిక్షణ అవగాహన కల్పిస్తూ నిర్దేశించిన పట్టిక ప్రకారం ప్రతి బిడ్డకు ప్రతి గర్భిణీ స్త్రీకి అందెటట్లు చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి భద్రయ్య, సూపర్వైజర్ స్టాప్, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు



# గ్రామ పంచాయతీ ఎన్నికల పరిశీలకులకు సన్మానం

**జ్ఞాపిక అందజేసి, శాలువలతో సత్కరించిన కలెక్టర్ డా. సత్య శారద**



వరంగల్ ప్రతినిధి,డిసెంబర్ 18,తరంగాలు: జిల్లాలో మూడు దశలుగా నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా, విజయవంతంగా ముగియడంలో కీలక పాత్ర పోషించిన ఎన్నికల పరిశీలకులను జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం కలెక్టరేట్‌లో ఘనంగా సన్మానించారు.గ్రామ పంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకురాలు బాల మాయాదేవి, ఎన్నికల వ్యయ పరిశీలకురాలు (ఎక్స్పెండిచర్ అబ్జర్వర్) సునయానా చౌహాన్ ను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పరిశీలకులకు జ్ఞాపికలు అందజేసి, శాలువలతో ఘనంగా సత్కరించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎన్నికల ప్రక్రియను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పరిశీలకులు నిరంతరం పర్యవేక్షణ చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రాం రెడ్డి, డిపిఓ కల్పన, ఆర్డీఓ లు సుమ, ఉమారాణి, ఎన్నికల విభాగానికి చెందిన అధికారులు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## వరంగల్ స్మార్ట్ సిటీ ప్రాజెక్టుల అమలు సామాజిక న్యాయం, సమాన అభివృద్ధి దిశగా సాగాలి

న్యూఢిల్లీ, డిసెంబర్ 18,తరంగాలు : వరంగల్ స్మార్ట్ సిటీ ప్రాజెక్టుల అమలు కేవలం మౌలిక సదుపాయాలకే పరిమితం కాకుండా, సామాజిక న్యాయం, సమాన అభివృద్ధి దిశగా సాగాలని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య స్పష్టం చేశారు. వరంగల్ నగరంలో అమలవుతున్న స్మార్ట్ సిటీ కార్యక్రమాల స్థితిగతులు, షెడ్యూల్డ్ కాస్ట్ (ఎస్సీ) వర్గాలకు అందు తున్న ప్రజల భాగస్వామ్యం అంశాలపై వరంగల్ లోక్‌సభ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల మంత్రిని పార్లమెంట్‌లో ప్రశ్నించారు.ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ, ముఖ్యంగా ఎస్సీ వర్గాలకు అందుబాటు ధరల్లో గృహాల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. అదేవిధంగా, నగరాభివృద్ధి ప్రణాళికల్లో ప్రజల ప్రత్యక్ష భాగస్వామ్యం ఉండాలని, వార్డు స్థాయి సమావేశాలు, ప్రజాభిప్రాయ సేకరణ, డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా పౌరుల సూచనలు తీసుకోవడం అవసరమని ఎంపీ పేర్కొన్నారు. వరంగల్‌ను ప్రజల అవసరాలకు అనుగుణంగా, సమగ్రంగా అభివృద్ధి చేసే బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని, ఈ దిశగా స్పష్టమైన చర్యలు తీసుకోవాలని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య డిమాండ్ చేశారు.వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అడిగిన ప్రశ్నకు కేంద్ర గృహనిర్మాణం, పట్టణ వ్యవహారాల సహాయ మంత్రి తోఖాన్ సాహు సమాధానమిస్తూ, స్మార్ట్ సిటీస్ మిషన్ కు ఎంపికయ్యాయని తెలిపారు. డిసెంబర్ 1, 2025 నాటికి గ్రేటర్ వరంగల్‌లో మొత్తం రూ.1,800 కోట్ల వ్యయంతో 119 ప్రాజెక్టులు చేపట్టగా, అందులో రూ.1,498 కోట్ల విలువైన 103 ప్రాజెక్టులు (87 శాతం) పూర్తయ్యాయని, మిగిలిన రూ.302 కోట్ల విలువైన 16 ప్రాజెక్టులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని వెల్లడించారు.



## డివోషనల్ టచ్ ఇక అక్కడ వర్కవుట్ కాదా?

ఇప్పుడు మన డివోషన్ టచ్ సినిమాల పరిస్థితి కూడా అలాగే తయారవుతోందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రీసెంట్‌గా విడుదలైన అఖండ 2నే దీనికి నిదర్శనంగా నిలుస్తోంది.ఏదైనా మితంగా తింటేనే ఆహారం..అదే అతిగా తింటే విషమంటారు. కొంత మందేమో ఎక్కదు అంటారు. ఇప్పుడు మన డివోషన్ టచ్ సినిమాల పరిస్థితి కూడా అలాగే తయారవుతోందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రీసెంట్‌గా విడుదలైన %-%అఖండ 2%-%నే దీనికి నిదర్శనంగా నిలుస్తోంది. నందమూరి బాలకృష్ణ హీరోగా బోయపాటి శ్రీను డైరెక్షన్‌లో రూపొందిన డివోషన్ టచ్ ఉన్న యాక్షన్ డ్రామా %-%అఖండ 2%-%. డివోషనల్ అంశాలకు దేశ భక్తిని, సనాతన ధర్మాన్ని జోడించి మూవీని తెరకెక్కించారు.భారీ అంచనాల మధ్య పాన్ ఇండియా మూవీగా రిలీజైన %-%అఖండ 2%-%కు ఇక్కడే అంతంత మాత్రం ఆదరణ లభిస్తుండగా ఉత్తరాదిలో మాత్రం అది కూడా దక్కడం లేదు. దేశ భక్తి, డివోషనల్ మూవీస్‌కి బ్రహ్మరథం పట్టిన బాలీవుడ్ ప్రేక్షకులు %-%అఖండ 2%-%ని మాత్రం పక్కన పెట్టడం అందరిని ఆశ్చర్యానికి గురి చేస్తోంది. దీంతో దక్షిణాదికి చెందిన డివోషనల్ మూవీస్ విషయంలో ఉత్తరాది ప్రేక్షకుల మైండ్ సెట్ మారిందనడానికి ఇది సంకేతమా? అనే అనుమానాలు మొదలయ్యాయి.బాహుబలి తరువాత దక్షిణాది చిత్రాలపై ఉత్తరాది ప్రేక్షకులు ఆసక్తిని చూపించడం మొదలు పెట్టారు. ఇదే క్రమంలో విడుదలైన కేజీఎఫ్, పుష్ప వంటి సినిమాలకూ బ్రహ్మరథం పట్టి కాసుల వర్షం కురిపించారు. ఆ తరువాత యాక్షన్‌తో పాటు డివోషనల్ అంశాలని జోడించిన సినిమాలని కూడా భారీ స్థాయిలో ఆదరించడం మొదలు పెట్టారు. కన్నడ యమూవీ %-%కాంతార%-%. తెలుగు మూవీ %-%హనుమాన్%-%లు ఇదే ఫార్ములాతో రూపొంది ఉత్తరాది బాక్సాఫీస్ వద్ద కాసులు వర్షం కురిపించాయి.అయితే తాజాగా ట్రెండ్ మారింది. అక్కడి ప్రేక్షకుల్లోనూ మార్పు వచ్చనట్టుగా కనిపిస్తోంది. %-%కాంతార 2%-%, మిరాయ్ సినిమాలే ఇందుకు నిదర్శనం. వీటికి ఉత్తరాదిలో ఆశించిన స్థాయిలో ఆదరణ దక్కలేదనే చెప్పాలి. ఇక రీసెంట్‌గా విడుదలైన %-%అఖండ 2%-% పరిస్థితి మరీ దారుణంగా ఉంది. ఈ సినిమాలో డివోషనల్ అంశాలతో పాటు దేశ భక్తి ప్రధానంగా సాగినా అక్కడి ప్రేక్షకులు ఈ సినిమాని పెద్దగా పట్టించుకోవడం లేదు. కారణం డివోషనల్ అంశాలు నచ్చకపోవడం వల్ల కాదు. దాన్ని సరైన పద్దతిలో తీయలేకపోవడమే ప్రధాన కారణంగా తెలుస్తోందిఅంతే కాకుండా %-%అఖండ 2%-% తరహాలో యాక్షన్ టచ్‌తో సాగే సినిమాల విషయంలో ఉత్తరాది ప్రేక్షకులు విసుగెత్తిపోయారనే సంకేతాల్ని అందించింది. తాజా పరిణామాల్ని దృష్టిలో పెట్టుకుని ఇకపై దక్షిణాది మేకర్స్ డివోషనల్ టచ్ ఉన్న యాక్షన్ సినిమాలు కాకుండా కంటెంట్ ప్రధానంగా సాగే సినిమాలపై దృష్టిపెడితే ఉత్తరాది ప్రేక్షకులు ఎప్పటిలాగే బ్రహ్మరథం పడతారు. బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తారు.

### బ్లాస్టింగ్‌లుక్ లో
## మెస్మరైజ్ చేస్తున్న నిధి అగర్వాల్..

ప్రముఖ హీరోయిన్ నిధి అగర్వాల్ ఇటీవల పవన్ కళ్యాణ్ హీరోగా ప్రముఖ డైరెక్టర్ జ్యోతికృష్ణ దర్శకత్వంలో వచ్చిన హరిహర వీరమల్లు సినిమాలో నటించి ప్రేక్షకులను ఆకట్టుకుంది.ప్రముఖ హీరోయిన్ నిధి అగర్వాల్ ఇటీవల పవన్ కళ్యాణ్ హీరోగా ప్రముఖ డైరెక్టర్ జ్యోతికృష్ణ దర్శకత్వంలో వచ్చిన హరిహర వీరమల్లు సినిమాలో నటించి ప్రేక్షకులను ఆకట్టుకుంది. ప్రస్తుతం మారుతి దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా నటిస్తున్న ది రాజా సాబ్ సినిమాలో ఒక హీరోయిన్ గా నటిస్తోంది. ఇందులో నిధి అగర్వాల్ తో పాటు రిద్ధీ కుమార్, మాళవిక మోహనన్ హీరోయిన్ లుగా నటిస్తున్నారు. పైగా మాళవిక మోహనన్ ఈ సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకులకు పరిచయమవుతున్న విషయం తెలిసిందే. ఈ సినిమా వచ్చే ఏడాది సంక్రాంతి సందర్భంగా విడుదలవుతోంది. ఇదిలా ఉండగా ఇటీవల ఈ సినిమా నుండి సహనా పాట విడుదల చేశారుఅలా ఒకవైపు తన సినిమా షూటింగ్లో బిజీగా ఉండగానే మరొకవైపు నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ ప్రేక్షకులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తోంది. అందులో భాగంగానే ఇప్పుడు సోషల్ మీడియాలో తన గ్లామర్ ఫోటోలను షేర్ చేసింది నిధి అగర్వాల్. బేబీ పింక్ కలర్ లో ఉన్న ఈ డ్రెస్ ఈమె అందాన్ని మరింత రెట్టింపు చేసింది. ముఖ్యంగా ఈ డ్రెస్ లో కుర్రకారును బ్లాస్టింగ్ చేస్తోంది. ప్రస్తుతం నిధి అగర్వాల్ షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో అభిమానులు పలు రకాల కామెంట్లు చేస్తున్నారు. ఈమెను ఇలా చూసి అమ్మడి అందాన్ని తట్టుకోవడం కష్టమే అంటూ తమదైన శైలిలో కామెంట్ బాక్స్ నింపేస్తున్నారుఇదిలా ఉండగా నిధి అగర్వాల్ ఇటీవల అసౌకర్యానికి గురైన విషయం తెలిసిందే. విషయంలోకి వెళ్తే.. ది రాజా సాబ్ సాంగ్ లాంచ్ ఈవెంట్ కోసం వందల మంది అభిమానులు రాగా.. వారంతా నిధి అగర్వాల్తో సెల్ఫీ కోసం ఎగబడడంతో ఆమె అసౌకర్యానికి గురైంది. ఇక మరొకవైపు ఒక మాల్ లో నిర్వహించిన వేడుక పూర్తి అయి.. బయటకు వస్తుండగా ఆమెతో కొంతమంది అసభ్యకరంగా ప్రవర్తించారు. సంబంధిత వీడియో కూడా ఇప్పుడు నెట్టింట చక్కర్లు కొడుతోంది. దీంతో ఈ ఘటనపై కేపిహెచ్బి పోలీసులు సుమోటోగా కేసు నమోదు చేశారు. ముఖ్యంగా మాల్ ఈవెంట్ నిర్వాహకులు అనుమతి తీసుకోలేదని.. అనుమతి లేకుండా ఇలాంటి ఈవెంట్లు ఎలా నిర్వహిస్తారో అంటూ ఫైర్ అయ్యారునిధి అగర్వాల్ విషయానికి వస్తే.. తెలుగు, తమిళ్ చిత్రాలలో ప్రధానంగా పనిచేసే ఈమె మిస్ దివా యూనివర్స్ 2014లో పాల్గొన్న ఈమె ఆ తర్వాత హిందీ చిత్రం మున్నా మైఖేల్ తో తన నటనా ప్రస్థానాన్ని మొదలు పెట్టింది. ఈ సినిమాతో ఉత్తమ మహిళ అరంగేట్రం విభాగంలో జీ సినీ అవార్డును కూడా అందుకుంది. ఆ తర్వాత సవ్యసాచి, ఈశ్వరన్ వంటి చిత్రాలతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇస్మార్ట్ శంకర్ సినిమాతో భారీ పాపులారిటీ అందుకుంది ఈ ముద్దుగుమ్మ.



## పుష్ప 3 వెనుక మేకర్స్ బ్రహ్మాస్త్రం లాంటి ఐడియా

మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణంలోనే బన్నీ సుకుమార్ కాంబోలో మరొక కొత్త సినిమా రాబోతోందట. ఇది పుష్ప ఫ్రాంచైజీకి ఏమాత్రం సంబంధం లేని ఒక సరికొత్త కథ అని తెలుస్తోంగత ఏడాది డిసెంబర్ లో విడుదలైన 'పుష్ప 2: ది రూల్' బాక్సాఫీస్ దగ్గర సృష్టించిన విధ్వంసం అంతా ఇంతా కాదు. అంచనాల ప్రకారం సుమారు 1700 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టి ట్రేడ్ వర్గాలను విస్మయానికి గురిచేసింది. మైత్రీ మూవీ మేకర్స్ కు ఈ సినిమా కనీవినీ ఎరుగని లాభాలను తెచ్చిపెట్టింది. దీంతో ఈ కాంబినేషన్ మీద అంచనాలు మరో లెవెల్ కి వెళ్లాయి. ఇప్పుడు అందరి కళ్లు వీరి తదుపరి ప్రాజెక్ట్ మీదే ఉన్నాయిసహజంగా ఇంత పెద్ద హిట్టు కొట్టిన తర్వాత ఫ్యాన్స్ వెంటనే 'పుష్ప 3' ఉంటుందని ఆశించారు. సినిమా క్లైమాక్స్ లో ఇచ్చిన లీడ్ కూడా అలాగే ఉంది. కానీ ఇప్పుడు ఇండస్ట్రీలో వినిపిస్తున్న టాక్ ప్రకారం అసలు ప్లాన్ వేరేలా ఉంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణంలోనే బన్నీ సుకుమార్ కాంబోలో మరొక కొత్త సినిమా రాబోతోందట. ఇది పుష్ప ఫ్రాంచైజీకి ఏమాత్రం సంబంధం లేని ఒక సరికొత్త కథ అని తెలుస్తోందిసుకుమార్ ఈసారి ఒక యునీక్ స్టోరీ లైన్ తో, హై ఎండ్ యాక్షన్ ఎలిమెంట్స్ తో బన్నీని చూపించడానికి రెడీ అవుతున్నారని తెలుస్తోంది. పుష్ప రాజ్ పాత్రలో ఊర మాస్ గా అలరించిన బన్నీని, ఈ కొత్త సినిమాలో ఒక డిఫరెంట్ అవతార్ లో ప్రెజెంట్ చేసే ఆలోచనలో ఉన్నారట. పుష్ప 3 కంటే ముందే ఈ కొత్త ప్రాజెక్ట్ పట్టాలెక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి





## 20 ఏళ్ల చిన్నోడితో డేటింగ్? నిజమేనా మేడమ్?

ఇప్పటికే అర్బాజ్ ఖాన్ తో విడాకులు, అర్జున్ కపూర్ తో డేటింగ్ సాగించిన ఆ 52 ఏళ్ల బోల్డ్ బ్యూటీ.. ఇప్పుడు మరో యువ వ్యాపారితో ప్రేమలో పడినట్లు తెలుస్తోందిప్రేమకు వయసుతో సంబంధం లేదని అంతా చెబుతుంటారు అది నిజమే కాదో పక్కన పెడితే.. కొందరిని చూస్తే అది నిజమా అని అనిపిస్తోంది. ఎందుకంటే ఇప్పుడు ఓ బ్యూటీ.. తనకన్నా 20 ఏళ్ల చిన్నోడితో డేటింగ్ చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. రీసెంట్ గా చెట్టాపట్టాలేసుకుని తిరుగుతూ కనిపించారు. ఇంతకీ ఎవరామేఎవరో కాదు.. ఆమె బాలీవుడ్ బ్యూటీ మలైకా అరోరా.. స్టన్నింగ్ లుక్స్, డ్రెస్సింగ్ స్టైల్, రిలేషన్ షిప్.. ఇలా ఆమె గురించి ప్రతి విషయం కూడా సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ అవుతుంటుంది. దీంతో సినిమాలతో సంబంధం లేకుండా అమ్మడు.. ఎప్పుడూ వార్తల్లో నిలుస్తుంటుందనే చెప్పాలి. అంతే కాదు ఎప్పుడూ ఆమె కోసం డిస్కషన్ నడుస్తోంఇప్పటికే అర్బాజ్ ఖాన్ తో విడాకులు, అర్జున్ కపూర్ తో డేటింగ్ సాగించిన ఆ 52 ఏళ్ల బోల్డ్ బ్యూటీ.. ఇప్పుడు మరో యువ వ్యాపారితో ప్రేమలో పడినట్లు తెలుస్తోంది. ముంబైకి చెందిన 32 ఏళ్ల డైమండ్ వ్యాపారి హర్ష్ మెహతాతో డేటింగ్ చేస్తున్నట్లు వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. రీసెంట్ గా ఇద్దరూ పలుమార్లు కలిసి కనిపించడం హాట్ టాపిక్ గా మారింపలు త్వరలోనే వారిద్దరూ పెళ్లి కూడా చేసుకోనున్నారని సోషల్ మీడియాలో పుకార్లు చక్కర్లు కొడుతున్నాయి. మరి డేటింగ్ తో పాటు మ్యారేజ్ విషయంలో అసలు నిజమేంటో వారిద్దరికే తెలియాలిఅయితే మోడల్, డ్యాన్సర్, యాంకర్ గా బాలీవుడ్ కు మలైకా సుపరిచితురాలే.

## పార్ట్ -2 బ్యాచ్ నేర్చుకోవాల్సిందిదే!




అంటే మొదటి భాగంతో పాటే కంటున్యూటీ కథను చేస్తూ వచ్చారు. మార్చిలో రిలీజ్ అంటే? షూటింగ్ సహా పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా కొంత వరకూ పూర్తయ్యాయి కాబట్టే ప్రకటించగలిగారు. %పాన్ ఇండియా ట్రెండ్ మొదలైన తర్వాత తెలుగు సినిమా స్వరూపం మారింది. ఒకే కథని రెండు భాగాల్లో చెప్పడం.. లేదంటే సెట్స్ కు వెళ్లిన తర్వాత నిడివి కారణంగా అప్పటికప్పుడు రెండు పార్టులుగా ప్రకటించడం జరుగుతుంది. ఈ విషయంలో మేకర్స్ కూడా క్లారిటీగా ఉండటం లేదన్నది వాస్తవం. %-%బాహుబలి%-% చిత్రాన్ని ఒకే భాగంగా రిలీజ్ చేయాలనుకున్నారు. కానీ సెట్స్ కు వెళ్లిన తర్వాత అది రెండు భాగాలు అయింది. %-%బాహుబలి%-% ఫ్రాంచైజీ ఒక్కో భాగం మూడు గంటలకు పైగానే ఉంటుంది. ఆ తర్వాత %-%పుష్ప%-% విషయంలో సెట్స్ కు వెళ్లిన తర్వాత అక్కడిక్కడ రెండు భాగాలు గా విడిపోయిందిసెట్స్ కు వెళ్లిన తర్వాత మారిన పరిస్థితులుఈ రెండు సినిమాల మొదటి భాగాలు హిట్ అయ్యాయి? కాబట్టి రెండో భాగం రిలీజ్ చేసారు. లేదంటే? రెండవ పార్ట్ వచ్చేదా? అంటే నో అనే చెప్పాలి.%-% దేవర 2%-% విషయంలో ఏం జరిగిందో తెలిసిందే. భారీ అంచనాల మధ్య కొరాటాల శివ %-%దేవర%-%ని పట్టాలెక్కించాడు. ఒకే భాగంగా ఈ చిత్రాన్ని రిలీజ్ చేయాలనుకున్నాడు. కానీ రెండు భాగాలు చెప్పాల్సిన కథ కావడంతో? సెట్స్ కు వెళ్లిన తర్వాత రెండు భాగాలు చేసాడు. కానీ మొదటి భాగం అనుకున్నంత గొప్ప సక్సస్ అవ్వలేదు. దీంతో తాత్కాలికంగా రెండవ భాగం హోల్డ్ లో పడింది. పట్టాలెక్కి స్తామం టున్నారు. కానీ అదెప్పుడు అన్నది క్లారిటీ లేదువాళ్లు మాత్రం నో అనడం లేదఎన్టీఆర్ నోట కూడా క్యాన్సిల్ అనే మాట రాలేదు. దీంతో కొరటాలకు ఇదో డ్రాబ్యాక్ లా మారింది. బాలీవుడ్ %-%బ్రహ్మాస్త్ర%-% విషయంలో కూడా ఇ ను రెండు భాగాలుగా ముందే ప్రకటించాడు. కానీ మొదటి భాగానికి భారీ ఓపెనింగ్స్ తప్ప విజయం సాధించలేదు. అయినా %-%బ్రహాస్త 2%-% ఉంటుంది? అని ప్రకటించారు గానీ అదెప్పుడు అన్నది ఎవరూ క్లారిటీ గా చెప్పలేకపోతున్నారు. కేవలం హిట్ టాక్ లేకపోవడంతోనే ఈరకమైన పరిస్థితులు ఎదురయ్యాయి? అన్నది కాదనలేని నిజంక్లైమాక్స్ లో ప్రకటన:అయితే ఒకే కథని ఇలా రెండు భాగాలు చేయడం విషయంలో బాలీవుడ్ డైరెక్టర్ ఆధిత్య ధర్ ఎంతో వ్యూహాత్మకంగా వెళ్లాడు? అన్నది ధురందర్‌తో అద్దం పడుతుంది. రణవీర్ సింగ్ కథానాయకుడిగా ఆదిత్య ధర్ తెరకెక్కించిన ఈ చిత్రం ఇటీవల రిలీజ్ అయి ఎంత పెద్ద విజయం సాధించిందో తెలిసిందే. సైలెంట్ గా వచ్చి బాక్సాఫీస్ ని చుట్టబె ట్టేసిన చిత్రమిది.

Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at ,HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com